ప్రజాశక్తి

శనివారం 21 జనవరి 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా







సమావేశంలో మాట్లాడుతున్న సమీర్‌శర్మ

అనీమియా నివారణకు చర్యలు

అధికారులకు సమీర్ శర్మ ఆదేశం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కష్ణా) : గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికల్లో అనీమియా నివారణకు సూక్ష్మస్థాయిలో చర్యలు తీసుకోవాలని సీఈఓ టు సీఎం డాక్టర్ సమీర్ శర్మ అన్నారు. శుక్రవారం ఆయన కష్ణాజిల్లాలో పర్యటించారు. తొలుత కలెక్టరేట్ సమావేశపు హాల్లో సుస్థిరాభివద్ధి లక్ష్యాలకు సంబంధించి 8 ప్రధాన సూచికల్లో జిల్లా ప్రగతి గురించి సమీక్షించారు. జిల్లాలో అనీమియా నివారణకు తీసుకుంటున్న చర్యల గురించి సమీర్ శర్మకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సమర్పించారు. మచిలీపట్నం, పామర్రు, తోట్లవల్లూరు, ఉయ్యూరు మండలాల్లో ఎంపీడీఓలు, వైద్యాధికారులు, ఏఎన్ఎంలతో సమీర్ శర్మ వీసీ ద్వారా మాట్లాడారు.

కాలుష్య నివారణా చర్యలు తీసుకోండి

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పటిష్టంగా అమలయ్యేలా చూడాలని సీఈఓ టు సీఎం, రాష్ట్ర కాలుష్య నియంత్రణా మండలి చైర్మన్ డాక్టర్ సమీర్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్లో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాతో కలసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ చట్టం-1986 కింద రాష్ట్రంలో గత నవంబర్ 1 నుండి ప్లాస్టిక్ ప్లెక్సీ బ్యానర్లను నిషేధించగా, తదుపరి ఈనెల 26వ తేదీ వరకు నిషేధిత తేదీ పొండిగించినట్లు తెలిపారు. అనంతరం ఎపి ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సమీర్ శర్మ, కలెక్టర్‌ను కలిసి తమ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈసమావేశంల్లో జెసి డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, కాలుష్య నియంత్రణ మండలి జోనల్ అధికారి ఎన్.భాస్కరరావు, డిఆర్‌డిఎ పీడీ పి.ఎస్.ఆర్.ప్రసాద్, డిపిఓ నాగేశ్వర నాయక్, డిఎం అండ్ హెచ్ డా.గీతాబాయి పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత ఉట్టిపడేలా గణతంత్ర వేడుకలు : డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : జాతీయ సమైక్యత ఉట్టిపడేలా గణతంత్ర వేడుకలు నిర్వహించేందుకు ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఏర్పాట్లను పూర్తి చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న 74వ గణతంత్ర వేడుకల ఏర్పాట్లను శుక్రవారం వివిధ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ డిల్లీరావు, ఎంఎల్‌సి, ప్రభుత్వ కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురామ్, నగర పోలీస్ కమిషనర్ క్రాంతి రానా టాటా, మున్సిపల్ కమిషనర్ స్వప్నికల్ దినకర్ పుడ్కర్ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పతాకావిష్కరణ చేస్తారని, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొంటారని తెలిపారు. జెసి ఎస్.నూపుర్ అజయ్, డిఆర్‌వో కె.మోహన్‌కుమార్, సబ్ కలెక్టర్ అతిధి సింగ్ పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న డిల్లీరావు, తలశిల, దినకర్, కాంతిరాణా టాటా తదితరులు

కానిస్టేబుల్ పరీక్షలకు పటిష్ట బందోబస్తు : సిపి

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 22న జరిగే కానిస్టేబుల్ పరీక్షల బందోబస్తు ఏర్పాట్లపై ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా శుక్రవారం అధికారులతో సమీక్షించారు. ఎపి స్థాయి పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు (ఎపిఎస్ఎల్‌పిఆర్‌బి) నిర్వహిస్తున్న ఈపరీక్ష నిర్వహణకు పటిష్ట భద్రతా ఏర్పాట్లపై తన కార్యాలయంలో అధికారులతో చర్చించారు. 700 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అడ్మిన్ డిసిపి మోకా సత్తిబాబు, ట్రాఫిక్ డిసిపి కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'డయల్ యువర్ పోలీస్ కమిషనర్'లో 10 ఫిర్యాదులు

ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా శుక్రవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు నిర్వహించిన 'డయల్ యువర్ పోలీస్ కమిషనర్' కార్యక్రమంలో 10 ఫిర్యాదులు వచ్చాయి. ట్రాఫిక్ సమస్యలు, అసాంఘిక శక్తులు, కుటుంబ కలహాలు, ఆర్థిక నేరాలు, స్థలం తగాదాల గురించి ఫిర్యాదులు అందాయి. కమిషనర్ సంబంధిత పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలు, ట్రాఫిక్ అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలు చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు.

టిడిపి శ్రేణుల్లో అయోమయం

- మరోసారి తెరపైకి గ్రూపుల పోరు
- ఎంపి కేశినేనిపై చంద్రబాబుకు ఫిర్యాదు?





ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీలో ఆసక్తి కరంగా రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మరీ ముఖ్యంగా సిట్టింగ్ ఎంపి కేశినానికి అదే పార్టీకి చెందిన ఇరత నేతలు మాజీ మంత్రి దేవినేని ఉమా, మాజీ ఎమ్మెల్యే బోండా ఉమా, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, నాగూల్ మీరా వంటి నేతల మధ్య విభేదాలు తారా స్థాయికి చేరుతున్నట్లు ఆ పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నాయి. తాజాగా టిడిపి అధినేత చంద్రబాబుకు కేశినేనిపై ఆయన వ్యతిరేక గ్రూపు నాయకులు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. దీంతో కేశినేనిపై చంద్రబాబు గుర్రుగా ఉన్నట్లు తెలిసింది. విజయవాడ లోక్‌సభ స్థానం నుంచి టిడిపి ఎంపిగా వరుసగా రెండు సార్లు గెలిచిన కేశినేని నాని గ్రూపు రాజకీయాలు, టిడిపి అధిష్టానం తీరుపై అసంతృప్తిగా ఉన్న నేపథ్యంలో ఒక దశలో రాజకీయాలకు గుడ్ బై చెబుతారనే చర్చ కూడా జరిగింది. అంతేకాకుండా వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయబోనని నేరుగా సంకేతాలు కూడా ఇచ్చారని ప్రచారం జరిగింది. అయితే ఇటీవల ఆయన తన మనసు మార్చుకున్నట్లు చర్చించుకుంటున్నారు. అనుచరులు, తనను నమ్ముకుని ఉన్న నేతలు, కేడర్, కార్యకర్తలు కేశినేని నానిపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి తీసుకొచ్చినట్లు సమాచారం. టిడిపిలోనే యాక్టివ్ కావాలని కోరినట్లు తెలిసింది. ఈనేపథ్యంలో అటు సొంత పార్టీలోని అంతర్గత ప్రత్యర్థులు, మరోవైపు అధికార పక్షం రాజకీయ ప్రత్యర్థులను ఎదుర్కొనేందుకు సమాయత్తం అవుతున్నారు. అందుకు తగినవిధంగా వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుగు తమ్ముళ్లు చర్చించుకుంటున్నారు. తొలిదఫా ఎంపిగా గెలిచినప్పటి కంటే రెండో సారి 2019లో ఎంపిగా గెలిచిన నాటి నుంచి టిడిపిలో అంతర్గత పోరు తెరపైకి వచ్చింది. టిడిపి సీనియర్ నేతలైన దేవినేని ఉమా, బోండా ఉమా, బుద్దా వెంకన్న తర్వాత కేశినేని నాని టిడిపిలోకి వచ్చారు. తొలుత వీరు సహకారం అందించినా తర్వాత విభేదాలు పొడచూపాయి. ప్రస్తుతం వీరి ముగ్గురిని ఎదుర్కొనేందుకు ఎంపి ఫోకస్ పెట్టినట్లు సమాచారం. అంతేకాకండా తనతో విభేదించిన సోదరుడు కేశినేని చిన్నిని కేశినేని నానికి పోటీగా తెరపైకి తెచ్చింది కూడా వీరేనని ప్రచారం జరుగుతోంది. దీనికితోడు సొంత పార్టీలో తనను వ్యతిరేకిస్తున్న నేతలతోనే చిన్నీ రాజకీయాలు చేస్తుండటం నానికి చిక్కులు మరింతగా పెరిగాయి. ఈ గ్రూపు విభేదాలతో టిడిపి అధిష్టానం ఇరుకున పడుతోందని ఆ పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నాయి. ఇదిలా ఉంటే మైలవరంలో దేవినేని ఉమాకు, విజయవాడ పశ్చిమ నియోజక వర్గం నుంచి బుద్దా వెంకన్నకు, విజయవాడ సెంట్రల్ నుంచి బొండా ఉమాకు చెక్ పెట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు చర్చ మొదలైంది. వీరికి సీట్లు రానివ్వకుండా అడ్డుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. దీనిలో భాగంగా తొలుత మైలవరం మీద దృష్టి సారించినట్లు తెలిసింది. వైసిపి ఎంఎల్ఎ వసంత కృష్ణప్రసాద్ కుటుంబాన్ని టిడిపిలోకి తెచ్చేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు జరుగుతున్నట్లు చర్చించుకుంటున్నారు. దీంతోపాటు బుద్దా వెంకన్నకు చెక్ పెట్టేందుకు మాజీ ఎంఎల్ఎ జలీల్ ఖాన్‌ను నాని ప్రోత్సహిస్తున్నట్లు, విజయవాడ సెంట్రల్‌లో బొండా ఉమాకు బదులు వంగవీటీ రాధాకు టికెట్ ఇప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు టిడిపి శ్రేణులు చర్చించుకుంటున్నాయి. టిడిపి అధ్యక్షుడు చంద్రబాబుకు విధేయుడిగా ఉంటూనే తన మాటను నెగ్గించుకోవాలని అడుగులు వేస్తున్నట్లు సమాచారం.

పాత ప్రభుత్వాస్పత్రి భవనం నిర్మించాలని కలెక్టర్‌కు ఎంపి కేశినేని లేఖ

ప్రజాశక్తి - విజయవాడ : టిడిపి ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేసిన విజయవాడ పాత ప్రభుత్వాస్పత్రిలోని భవనాన్ని నిర్మించకుండా మూడేళ్ల నుండి వదిలేయడం దుర్మార్గమని, తక్షణం ఆ భవన నిర్మాణానికి కషి చేయాలని కోరుతూ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావుకు విజయవాడ ఎంపి కేశినేని నాని లేఖ రాశారు. ఏటా 9వేల ప్రసవాలు, 60వేలకుపైగా గర్భిణీల ఓపిలు ఉంటున్న ముఖ్యమైన ఈ ఆస్పత్రి ప్రసూతి భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. నిధుల కొరత ఉంటే ఎన్జీవోలు, ట్రస్టుల నుంచి నిధులు సమీకరించేందుకు, ఎంపి లాడ్స్ నుండి కూడా కొంత మేరకు నిధులు కేటాయించేందుకు సిద్ధమని ఆయన పేర్కొన్నారు.

పునాదులు దాటని ఇళ్లు

- కృష్ణాజిల్లాకు మంజూరైన గృహాలు 69,285
- ఉగాదికి గృహ ప్రవేశాల లక్ష్యం 16,875
- పూర్తయినవి 8,699 మాత్రమే
- శంకుస్థాపన జరిగి 19 నెలలు



ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

పేదలందరికీ ఇళ్ల పథకం ద్వారా పెద్దఎత్తున గృహ నిర్మాణాలు చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటిస్తున్న దానికీ, ఆచరణకు పొంతన లేకుండా పోయింది. 19 నెలల క్రితం గృహాల నిర్మాణానికి శంకుస్థాపన జరిగినా ఇప్పటికీ నామమాత్రంగానే గృహాల నిర్మాణాలు పూర్తయ్యాయి. ఈనేపథ్యంలో ఉగాదికి లక్ష్యంగా నిర్ణయించిన గృహాల నిర్మాణం ఎంత వరకు పూర్తవుతాయనేది ప్రశార్థకంగా మారింది.

2021 జులై మూడో తేదీన పేదలందరికీ ఇళ్ల పథకంలో గృహ నిర్మాణాలకు ఉమ్మడి కృష్ణాజిల్లాలోని కైకలూరులో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. పునర్విభజన తర్వాత కొత్తగా ఏర్పడిన కృష్ణాజిల్లాలో 93,245 మంది లబ్ధిదారుల గృహ నిర్మాణాలకు సంబంధించి జిల్లా అధికారులు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నారు. అయితే 19 నెలలు గడిచినా పదోవంతు కూడా నిర్మాణాలు పూర్తికాలేదు. 8,699 మంది మాత్రమే గృహాలను నిర్మించుకోగలిగారు. స్లాబుల

పునాదులు దాటని ఇళ్లు

దశలో 3,073, పునాదులు దాటిన గోడల నిర్మాణ దశలో 2,582 గృహాలున్నాయి. బేస్‌మెంట్ లెవెల్‌లో 9706 గృహాలున్నాయి. తాజాగా జిల్లా యంత్రాంగం ఉగాదికి 16,875 గృహ నిర్మాణాలు పూర్తి చేసి గృహ ప్రవేశాలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. మరో రెండు నెలల్లోనే మరో 8,176 గృహ నిర్మాణాలు పూర్తి చేయాల్సి ఉంది. ఇప్పటి వరకు జరిగిన నిర్మాణాలను పరిశీలిస్తే నిర్దేశించిన గడువులోగా పెట్టుకున్న లక్ష్యం పూర్తికావడం ప్రశార్థకంగా మారింది.

పునాదుల్లోనే 69,285 గృహాలు

కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకర్గం వణుకూరులో లబ్ధిదారులు గృహాలను సొంతంగా నిర్మించుకోలేని పరిస్థితుల్లో కాంట్రాక్టర్లకు అప్పగించారు. ఒక్కో ఇంటికి ప్రభుత్వం లబ్ధిదారులకు రూ.1.80 లక్షలు ఇస్తోంది. గృహ నిర్మాణానికి లబ్ధిదారులు అదనంగా మరో రూ.3,70 లక్షలు చెల్లించాల్సి వస్తోంది. మొత్తం రూ.5.50 లక్షల వరకు ఖర్చవుతోంది. ప్రభుత్వం లబ్ధిదారులకు ఇచ్చేదానికి, నిర్మాణానికి అవుతున్న వ్యయానికి పొంతన లేకుండా పోయింది. అదనపు వ్యయానికి సంబంధించి అప్పు దొరికిన లబ్ధిదారులు మాత్రమే ఇల్లు నిర్మించుకోగలుగుతున్నారు. ఈనేపథ్యంలో అత్యధికులు గృహాలు నిర్మించుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈనేపథ్యంలోనే గృహ నిర్మాణానికి అవసరమైన పూర్తిస్థాయి నిధులను ప్రభుత్వం కేటాయిస్తేనే గృహ నిర్మాణాలను పూర్తి చేయగలమని లబ్ధిదారులు అంటున్నారు.

కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని నిరసన



ప్రజాశక్తి మైలవరం : తొలగించిన పంచాయతీ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్. సుధాకర్ డిమాండ్ చేశారు. మండలంలోని వెల్వడం గ్రామపంచాయతీలో 11 మందిని ఇటీవల విధుల నుంచి తొలగించారు.వారిని వెంటనే విధుల్లో తీసుకోవాలని శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో సచివాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఏడు నెలలుగా కార్మికులకు జీతాలు ఇవ్వలేదని, కక్ష సాధింపుతోనే కార్మికులను తొలగించారనీ, ఇది దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి అకారణంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పత్తిపాటి నాగేశ్వరరావు, కూరపాటి కోటేష్,పత్తిపాటి కోటేష్,దొండపాడు సుగుణ రావు, తదితరులు,పాల్గొన్నారు.

గుండెపోటుతో వైసిపి నాయకుడు మృతి

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల గ్రామ పంచాయతీ 7వ వార్డు సభ్యురాలు వంగా కామేశ్వరి భర్త, వైసిపి నాయకుడు వంగా శ్రీనివాసరావు (55) గుండెపోటుతో శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందాడు. గురువారం రాత్రి 10 గంటల వరకు కుటుంబ సభ్యులతో గడిపి భోజనం చేసి నిద్ర పోయాడు. అర్ధరాత్రి తర్వాత ఒక్క సారిగా షుగర్ లెవెల్స్, పల్స్ పడిపోయాయి. ఇదే సమయంలో గుండెపోటు రావటంతో ఆకస్మికంగా మృతి చెందాడు. శ్రీనివాసరావు మతదేహాన్ని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు, గ్రామ సర్పంచ్ వేల్పుల సునీత, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, తదితరులు సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి -తిరువూరు : రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా తిరువూరు డివిజన్ మోటార్ వెహి కల్ ఇన్స్పెక్టర్ కె. రవిగోపాల్ స్థానిక శ్రీ నిధి టెక్నో స్కూల్లో రోడ్డు భద్రత, దాని యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రవిగోపాల్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై తీసుకోవాల్సిన జా గ్రత్తలను విద్యార్థులకు, డ్రైవర్లకు వివ రించారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం. కిషోర్ బాబు, ప్రిన్సి పల్ ఆర్. వెంకట నారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు డ్రైవర్లు పాల్గొన్నారు

సిఆర్‌డిఎ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా ప్రమోషన్



ప్రజాశక్తి - విజయవాడరూరల్ :విజయవాడ రూరల్ మండల తహసీల్దార్ బి. శ్రీనివాస్ నాయక్‌కు పదోన్నతి పొందారు. సిఆర్‌డిఎ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ డాక్టర్. కె. ఎస్. జవహర్ రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత రెండున్నర ఏళ్ళు పైగా తహసీల్దార్ గా రూరల్ లో పని చేస్తున్నారు. ఆయన కు పదోన్నతి లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ఎఎంసి కార్యాలయంలో మద్యం తాగిన సిబ్బంది


ప్రజాశక్తి-మైలవరం : రైతులు కోసం ఏర్పాటుచేసిన కార్యాలయం అది. కానీ కొంతమంది సిబ్బంది ఆ కార్యాలయాన్ని మద్యం పబ్బు గా మార్చేస్తున్నారు. మైలవరం ఏఎంసీ కార్యాలయంలో సిబ్బంది మద్యం సేవిస్తున్న వైనం ఆలస్యంగా వెలుగు చూసింది.శుక్రవారం కొన్ని ప్రచార మాధ్యమాలు, వాట్సాప్ గ్రూపులో హల్చల్ చేసింది. వివరాల ప్రకారం మైలవరం ఏఎంసి లో కాంట్రాక్ట్ పద్ధతిలో యాడ్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న పీర్. సాహెబ్ (చంటి), నాగరాజులు కార్యాలయంలోనే మద్యం సేవిం చారు. అనేకసార్లు రైతుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని, గతంలో ఆరోపణలు కూడా వీరిపై వినిపించాయి.ఎవరు అధికారంలో ఉన్న వారిని ప్రసన్నం చేసుకొని ఇక్కడే తిష్ట వేస్తున్నారు. దీనితో వీరి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది.

విధులనుండి తొలగించాం : మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్

మైలవరం ఏఎంసీ కార్యాలయంలో సిబ్బంది మద్యం సేవించడం పై విచారణ నిమిత్తం వచ్చిన డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ ఏ.శారదా రాణి,అసిస్టెంట్ డైరెక్టర్ ఏ. కిషోర్లు, విచారణ చేపట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ విచారణ జరిపించమని వీరిద్దరిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రస్తుతం విధుల నుంచి తొలగించామన్నారు. ప్రభుత్వ కార్యాలయంలో మద్యం సేవిం చడం దుర్మార్గమని పూర్తిగా విచారణ చేసి కమిషనర్ కు నివేదిక అందజేస్తామన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టం కొనసాగించాలని నిరసన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని యధావిధిగా కొనసాగించి, సబ్ ప్లాన్ నిధులను ఎస్సీల కొరకు ఉపయోగించి వారిని అభివద్ధి చేయాలని కెవిపిఎస్ జిల్లా నాయకులు జుజ్జువరపు వెంకటరావు కోరారు. పట్టణంలోని ఎన్టీఆర్ కూడలిలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కొనసాగించాలని, సబ్ ప్లాన్ నిధులను ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే ఉపయోగించి వారిని అభివద్ధి చేయాలని నినాదాలు చేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ మండల రెవెన్యూ



ఇన్స్ స్పెక్టర్ యు ఆనంద్, తాసిల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావులకు వినతి పత్రం అందజేశారు. కెవిపిఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆదిమళ్ళ అబ్రహం, పెద్దపాక లక్ష్మీనారాయణ, డప్పు కళాకారులు కొత్తపల్లి ఏసు, జాన్ రాములు, యాకోబు, చిన్న కొండయ్య, ఎస్సీ నాయకులు కూచిపూడి సుధాకర్, చుక్క లింగరాజు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై బాలికలు అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి-ఎ.కొండూరు : బాలికలు ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో విద్యావంతులుగా అయినప్పుడే చట్టాల పట్ల అవగాహన చేసుకోగలుగుతారని బాల్యవివాహాలను ప్రతిఒక్క బాలిక వ్యతిరేకించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ టి .శివకుమారి మరియు ఝాన్సీ మహిళా సంరక్షణ కార్యదర్శి శేషారత్నం అన్నారు శుక్రవారం కిశోర బాలికల దినోత్సవం సందర్భంగా ఎ కొండూరులోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికలకు బాల్య వివాహాలు లింగ వివక్షత దిశా చట్టం చైల్డ్ హెల్ప్ లైన్స్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యాలయంలోని బాలికలకు వివిధ అంశాలపై వ్యాసరచన పోటీలను డ్రాయింగ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపాల్ ఎస్ కే. మిరున్నిస అంగన్వాడీ కార్యకర్తలు విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.**ప్రజాశక్తి-వీరులపాడు :** బాలికల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని నరసింహారావు పాలెం గ్రామంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పర్యావరణం, కోవిడ్ కు సంబంధించిన అంశం పైన డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న బాలికలకు ప్రధమ, ద్వితీయ, తతీయ బహుమతులు అందజేశారు. కంచికచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ, ప్రధాన ఉపాధ్యాయులు ఉస్మాన్ ఖాన్, సూపర్వైజర్ స్పందన తదితరులు పాల్గొన్నారు .

ప్రజాశక్తి- జగ్గయ్యపేట : జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని మల్కాపురం, బూదవాడ గ్రామాలలో కిషోర్ బాలికలకు డ్రాయింగ్, వ్యాసరచన, ఆటలపోటీలు నిర్వహించారు. సిడిపిఓ గ్లోరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధి నివారణపై తండాల్లో కళా బృందాల అవగాహన

ప్రజాశక్తి-ఎ.కొండూరు

జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుహాసిని ఏ కొండూరు మండలంలోని గిరిజన తండాలలో గిరిజనులకు కిడ్నీ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించేందుకు తండాలలో కళాజాత బృందాలు పర్యటిస్తున్నట్లు జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఎం సుహాసిని తెలిపారు. శుక్రవారం మండలంలోని దీప్లానగర్ మాన్సింగ్ తండాలలో నిర్వహించారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కిడ్నీ వ్యాధులు ఎఎ పరిస్థితుల్లో వస్తాయో వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలు ఏమిటో కళాబందాల ద్వారా గిరిజనులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. మండలంలోని రోజుకు రెండు గిరిజన తండాలలో ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. తండాలోనే కాక కిడ్నీ వ్యాధులు అధికంగా ఉన్న గ్రామాల్లో కూడా కళాజాత బందాలు పర్యటించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో హాస్పటల్ డాక్టర్. ఆర్ దివిజా సూపర్వైజర్ బాలమురళీకష్ణ ల్యాబ్ టెక్నీషియన్ వై శ్రీనివాసరావు ఏఎన్ఎంలు ఎమ్ఎల్ హెచ్ పి లు ఆశా వర్కర్లు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పతకాలు

ప్రజాశక్తి మైలవరం : రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో మైలవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రజిత పతకాలు సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ శ్రీరామ్ మూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18,19 తేదీలలో నంద్యాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో జరిగిన అండర్-19 ఫెన్సింగ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు డి. సీతయ్య, బి.రిషి నాయక్ లు పాయిల్ విభాగంలో కనబరచిన ప్రతిభకు రజిత పతకాలు సాధించారన్నారు.

ఎల్ హెచ్ ఆర్ విద్యార్థులకు పతకాలు : రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో మైలవరం లక్కిరెడ్డి అనిమిరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి కాంస్య పథకాలు సాధించినట్లు పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు డి రాంప్రసాదరావు శుక్రవారం తెలిపారు. అండర్- 19 విభాగంలో ఎం.గునశేఖర్,యూ. అజయ్ కుమార్, టి. సాయి కష్ణ,ఎన్. ఈశ్వర్ చైతన్య,పి.హరీష్ చేరణ్లు కాంస్య పతకాలు సాధించారన్నారు.

కానిస్టేబుల్ పరీక్షకు సర్వం సిద్ధం : ఎస్పి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్ష పూర్తి పారదర్శకంగా పటిష్ట పోలీస్ బందోబస్తు నడుమ నిర్వహించేందుకు సర్వంసిద్ధమైనట్లు జిల్లా ఎస్పీ పి. జాషువ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ పోలీసుశాఖలోకి కానిస్టేబుల్ ఉద్యోగ నియామకాలకు 22 వ తేదీ పరీక్షలు నిర్వహించనుంది. ఈ సందర్భంగా ఎస్పీ జాషువా మాట్లాడుతూ కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షకు పటిష్ట భద్రతా చర్యలు పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల సెక్షన్ 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షకు పూర్తి ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 27 పరీక్షా కేంద్రాలలో 18,062 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకో వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమ నిబంధనలు ఎస్పీ తెలియజేశారు.

పరీక్షా కేంద్రం విషయంలో గందరగోళం వద్దు : కానూరు, గన్నవరం పరిధిలో పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలను ముందుగానే పరిశీలించుకోవాలన్నారు. సిద్ధార్థ ఇన్స్టిట్యూషన్స్ పేరున 7 పరీక్షా కేంద్రాలు ఉన్నాయనీ, ముందుగానే పరీక్షా కేంద్రాలను సందర్శించి గందరగోళం అధిగమించవచ్చున్నారు.

ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేదు: ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 01:00 వరకు నిర్వహించే కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షకు 9 గంటలకే అభ్యర్థులంతా పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవాలన్నారు.



పరీక్షా సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతిలేదన్నారు. పరీక్షా కేంద్రాల్లోనికి ఎలాంటి సెల్ ఫోన్స్ , ఎలక్ట్రానిక్ పరికరాలు, స్టాప్ వాచ్లు, ఇతర పరికరాలకు అనుమతి లేదన్నారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్స్ తో పాటు, బ్లూ/బ్లాక్ పెన్, ఒరిజినల్ గుర్తింపు కార్డు తీసుకురావాలి. అభ్యర్థులు అవకతవకలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.

దళారులను నమ్మొద్దు: పరీక్ష రాయకుండా నగదు చెల్లిస్తే ఉద్యోగం వస్తుందని చెప్పే దళారుల మాటలను నమ్మి అభ్యర్థులు మోసపోవద్దన్నారు. నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులకు మాత్రమే ఉద్యోగం లభిస్తుందన్నారు.



21 రోజుల్లోనే రైతుల అకౌంట్లో నగదు జమ : ఏడిఎ

ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్

మచిలీపట్నం వ్యవసాయ శాఖ ఏడిఎ కె. శ్రీనివాసరావు, ఎంఏఓజి వి శివప్రసాద్ లు ధాన్యం కొనుగోలుకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పలు ఆర్బికేల పరిధిలో ధాన్యం పరిశీలించి రైతులతో శుక్రవారం మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాటా ్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళారీల నుండి రైతులను కాపాడే ఉద్దేశంతో ప్రభుత్వం నేరుగా రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొని 21 రోజుల్లో రైతుల వ్యక్తిగత అకౌంట్లో జమ చేస్తోందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ సి హెచ్ హర్షిత, ఎస్ మోహన్ బాబు, జి వెంకటేశ్వరరావు,కే సీతయ్య, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మూడా వైస్ చైర్మన్‌గా రాజ్యలక్ష్మి

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా) : మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ గా కె రాజ్యలక్ష్మి నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం చేసింది. ఇప్పటివరకు వైస్ చైర్మన్గా కోనేరు రంగారావు సిఫార్సులు కమిటీ తాహసిల్దార్ కె.నారా యణరెడ్డి ఇన్చార్జి గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం రాజమండ్రి లో స్పెషల్ కలక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నా రాజ్య లక్ష్మి గతంలో ఉమ్మడి కష్ణాజిల్లా సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ గా నూజివీడు సబ్ కలెక్టర్గా బాధ్యతలు నిర్వహించారు.

సంక్షేమ పథకాలపై కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-బంటుమిల్లి : కత్తివెన్ను మండలంలోని ఒంటిల్లు, శీతనపల్లి బంటుమిల్లి మండలంలోని ఆముదాలపల్లి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని గ్రామస్థులకు వివరిస్తూ కరపత్రాలను అందించారు. శీతనపల్లి గ్రామానికి చెందిన వికలాంగురాలైన గంటా జ్యోతికి మూడు చక్రాల సైకిల్ ను తక్షణమే అందించాలని అధికారులకు సూచించారు. శీతనపల్లిల్లో గ్రామస్తుల అభ్యర్థన మేరకు చర్చ్ నిర్మాణానికి తన వంతు సాయంగా రూ.లక్ష అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలోని అంగనవాడీ, ఎలిమెంటరీ పాఠశాల చిన్నారులతో ముచ్చటించి విద్యార్థులతో కలిసి భోజనం



కరపత్రాలు పంపిణీ చేస్తున్న మంత్రి జోగి రమేష్

చేశారు. ఈ కార్యక్రమంలో కత్తివెన్ను, బంటుమిల్లి జెడ్పీటీసీలు మైలా రత్న కుమారి, మలిసెట్టీ వెంకట రమణ, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కొల్లటి గంగాధర రావు, కత్తివెన్ను, బంటుమిల్లి ఎంపిడిఓ లు పిచ్చిబాబు, స్వర్ణ భారతి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని ఓర్వలేకపోతున్న ప్రతిపక్షాలు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-కోడూరు

ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామ వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు తెలియజేయాలని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు సూచించారు. శుక్రవారం కోడూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శాఖ అధికారుల తోనూ గ్రామ వాలంటీర్లతోను సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతిపక్షాలు అబివృద్ధిని చూసి ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేయడం తప్ప మరేమీ లేదన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు లేనిపోని రాద్ధాంతాలు చేసి అధికార పార్టీ నాయకులను రెచ్చగొడుతున్నారని ఇది సమంజసం కాదని హితవు పలికారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు, దివి మార్కెట్ యార్డ్ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, కోడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్నా షైని పాల్గొన్నారు.



వెంట్రప్రగడలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి వర్ల కుమార్ రాజా పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమ దందాలు చేసి కోట్లు సంపాదించి వాటిలో పంపకాలలో తేడాలు వచ్చి వ్యక్తిని చంపి కేసు లేకుండా తప్పించుకుని తిరుగుతున్న వ్యక్తులపై పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి శిక్షపడేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు రమేష్ చౌదరి (చంటి) కార్యదర్శి మసి ముక్కు రాంబాబు, గొర్రెపర్తి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు


ఎపిఎస్‌జిఒ సంఘ నేతల వ్యాఖ్యలపై ఖండన

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంపై ఎ.పి.ఎస్.జి.వో. సంఘం బురద జల్లుడు కార్యక్రమం ఆపకపోతే తాము అంతే స్థాయిలో స్పందించాల్సి వస్తుందని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కష్ణా జిల్లా యూనిట్ నాయకులు శుక్రవారం తీవ్రంగా హెచ్చరించారు. శుక్రవారం జిల్లా యూనిట్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సంఘ నాయకులు మాట్లాడుతూ తమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్. సూర్యనారాయణపై వ్యక్తిగత దూషణలకు దిగడం, తమ సంఘ గుర్తింపు రద్దుచేయాలన్న ఎ.పి.ఎమ్.జి.వో. సంఘ అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి శివారెడ్డి వ్యాఖ్యలపై ఎ.పి.జి.ఇ.ఎ. కష్ణాజిల్లా నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. వారు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తమ సంఘ రాష్ట్ర కార్యవర్గం కె.ఆర్. సూర్యనారాయణ నేతత్వంలో ఉద్యోగులకు ప్రభుత్వం నుండి రావలసిన ఆర్థిక బకాయిల అంశంపై గవర్నరు ను కలవడం పట్ల ఎ.పి.ఎస్.జి.వో. నాయకులకు వచ్చిన అభ్యంతరాలు ఏంటో తెలపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు శ్రీపి.రాము, జిల్లా కార్యదర్శి తోట, వరప్రసాద్, కోశాధికారి బి. పాండురంగప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్. రాంబాబు, ఉపాధ్యక్షులు సి. హెచ్ బ్రహ్మానందబాబు



మాట్లాడుతున్న నాయకులు

తదితరులు పాల్గొన్నారు.



పాల సహకార సంఘానికి రూ.50 వేల వితరణ

ప్రజాశక్తి -మొవ్వ : మొవ్వ మండలం కారకంపాడు గ్రామ పాల సహకార సంఘానికి మాజీ మంత్రి, పెనమలూరు ఎంఎల్ఎ కొలుసు పార్థసారథి యాభైవేల రూపాయలు వితరణగా అందించారు. పార్థసారథి తండ్రి దివంగత నేత కె.పి.రెడ్డయ్య కష్ణా మిల్క్ యూనియన్ పరిధిలోని కారకంపాడు గ్రామ పాల సహకార సంఘంలో సభ్యులుగా ఉండి మృతిచెందిన నేపథ్యంలో కష్ణా క్షీరబంధు పథకం కింద రూ. 50 వేల చెక్కును కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు శుక్రవారం పార్థసారథికి అందించారు. గ్రామ పాల సంఘం అభివద్ధికి వినియోగించాలని, ఇంకా నిధులు అవసరమైతే ఏర్పాటు చేస్తానని క్షీరబంధు పథకం కింద అందించిన మొత్తాన్ని అక్కడికక్కడే గ్రామ పాల సహకార సంఘం అధ్యక్షులు కె.దేవయ్యకు అందించారు. ఈ సందర్భంగా దివంగత నేత కె.పి రెడ్డయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ ,మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ , వైసిపి నేత రామిరెడ్డి పలువురు అధికార అనధికార ప్రముఖులు ఎంఎల్ఎ పార్థసారథిని పరామర్శించారు

గృహ నిర్మాణ లబ్ధిదారులతో సమావేశం

ప్రజాశక్తి పెదపారుపూడి : నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా గృహ నిర్మాణ పురోగతి పెంచేందుకై లబ్ధిదారులతో ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి వెంట్రుప్రగడ గ్రామ సచివాలయం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి వాటి పరిష్కార మార్గాలను సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి, వెంట్రుప్రగడ గోపాలకష్ణ, పంచాయతీ కార్యదర్శి సాగర రాణి పాల్గొన్నారు.

రైతులకు మేలు చేసేందుకే గ్రామసభలు

ప్రజాశక్తి-ఘంటసాల : రైతులకు మేలు చేసేందుకే గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు శ్రీకాకుళం గ్రామ సర్పంచ్ ముప్పనేని రవిప్రసాద్ అన్నారు. వైఎస్సాఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం సమగ్ర రీ సర్వే గ్రామసభ శ్రీకాకుళంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల రీ సర్వే డిటి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతుల ప్రయోజనార్థం ప్రభుత్వం సమగ్ర రీ సర్వే కార్యక్రమం చేపట్టిందన్నారు. కొత్త రికార్డుల ప్రకారం భూ కమతం పటం, గ్రామ పటం, రీ సర్వే ల్యాండ్ రిజిస్టర్, శాశ్వత భూ హక్కు పత్రాన్ని రైతులకు అందించటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోల్కొండ శ్రీనివాసరావు, సర్వేయర్ సుధీర్, వీఆర్వోలు కర్రా నాగరాజు, వెంకటేశ్వరరావు, శివప్రసాద్, రైతులు, వలంటీర్లు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ నిర్మాణానికి విరాళం అందజేత

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాలలోని మహాత్మాజిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1984-85 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో బాలుర టాయిలెట్ కు వాటర్ ట్యాంక్ నిర్మాణం నిమిత్తం రూ.10 వేలు విరాళంగా అందజేశారు. శుక్రవారం ఈ నగదును మాజీ ఉప సర్పంచ్ గొర్రెపాటి సురేష్, కేడీసీసీబ్యాంక్ మేనేజర్ పివి.శ్రీనివాస్‌లు హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని శ్రీరంగవల్లికి అందించారు. ఈ సందర్భంగా గొర్రెపాటి సురేష్ మాట్లాడుతూ ఇటీవల పూర్వ విద్యార్థులందరూ పాఠశాలలో సమావేశమై పాఠశాల అభివద్ధికి కషి చేస్తామని హామీ ఇచ్చారని, దీనిలో భాగంగా రూ.10 వేల నగదును అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జొన్నలగడ రామారావు, వడ్లమూడి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పద్య పోటీలు

ప్రజాశక్తి-తిరువూరు: వేమన జయంతి సందర్భంగా తిరువూరు గ్రంథాలయంలో తెలుగు భాషా వికాస సమితి అధ్యక్షుడు తోట ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు



శుక్రవారం పద్య పోటీలు నిర్వహించారు. వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన తెలుగు ఉపాధ్యాయులు శంకరాచారి, శ్రీనివాసరావు, భరత కుమారి, రజిని సహకారంతో ఈపోటీలు నిర్వ హించినట్లు ఉమామహేశ్వరరావు తెలిపారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి పద్మావతి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

తిరువూరు ఫొటోగ్రాఫర్‌కు నేషనల్ అవార్డు

ప్రజాశక్తి-తిరువూరు: శోభ ఫొటోగ్రఫీ అకాడమీ నేషనల్ స్థాయి పోటీల్లో పాల్గొన్న తిరువూరుకు చెందిన ఫొటోగ్రాఫర్ కొత్తపల్లి కళ్యాణ్



ప్రథమ బహుమతి సాధించాడు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో అరకులో మొదటి నేషనల్ వర్క్ షాప్‌లో గిరిజన సాంప్రదాయాల జీవన విధానంపై ఫొటోగ్రఫీ పోటీలు జరిగాయి. వివిధ రాష్ట్రాల నుండి 25 మంది పాల్గొన్న ఈ పోటీలలో కళ్యాణ్ అత్యంత ప్రతిభ కనబర్చి ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నాడు. బహుమతిని అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసి పర్యవేక్షణ చైర్మన్ చట్టు మోహన్ చేతుల మీదుగా కళ్యాణ్ అందుకున్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఆర్‌టిఒ

ప్రజాశక్తి-నందిగామ: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని నందిగామ ఆర్‌డిఒ ఎం.పద్మావతి పేర్కొన్నారు. 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా మూడో రోజు శుక్రవారం నందిగామ పరిధిలోని తేజ డివిఆర్ కాలేజీ, చైతన్య జూనియర్ కాలేజీల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా నందిగామ ఆర్‌టిఒ ఎం.పద్మావతి, మోటార్ వాహన తనిఖీ అధికారి ఎంవిఎన్ రాజు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా ద్విచక్ర వాహనాలు ఉంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తేజ డివిఆర్ కాలేజీ ప్రిన్సిపల్ షేక్ వలి, చైతన్య జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ అమరనేని రమేష్‌బాబు పాల్గొన్నారు.

చదువుతో ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: ఎంఎన్‌ఆర్ ఫౌండేషన్ ద్వారా స్థానిక గీతాంజలి పబ్లిక్ స్కూల్లో యుటిఎఫ్ రూపొందించిన స్టడీ



మెటీరియల్‌ను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎన్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవడం ద్వారా ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చన్నారు. ఇందుకు ఎంఎన్‌ఆర్ ఫౌండేషన్ సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు మల్లాది తిరుపతిరావు, నాగేశ్వరరావు, గీతాంజలి హైస్కూల్ ప్రిన్సిపాల్ జి.మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గంపలగూడెం: మండలం యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులుగా చల్లపల్లి రమేష్, కుంభగిరి మోహన్‌రావు ఎన్నికైనట్లు కోట రాధాకష్ణ, శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా జిల్లా ఆడిట్ కన్వీనర్ ముత్తయ్య వ్యవహరించారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు వెంటనే ఇవ్వాలని తదితర అంశాలను తీర్మానించినట్లు వివరించారు.

జాతీయ నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకించండి

ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-నందిగామ: జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకించాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పిలుపునిచ్చారు. నందిగామ పట్టణంలోని ఎస్‌టియు భవనంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరగనున్న తరగతుల్లో మొదటి రోజు ఉదయం మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు డి.వి.కష్ణ, మధ్యాహ్నం కె.యస్.లక్ష్మణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం వల్ల దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థులకు విద్య దూరం కానుందన్నారు. విద్యా వ్యవస్థను మొత్తం కేంద్రీకరణం చేయటం వల్ల పేద విద్యార్థులకు విద్య దొరకటం కష్టమవుతుందని తెలిపారు. నూతన విద్యా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలపై బలవంతంగా రుద్దుతుందన్నారు. రాష్ట్రంలో సిఎం జగన్ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యా విధానాన్ని తూచా తప్పకుండా అమలు చేయడం, విద్యా వ్యవస్థను మొత్తం ప్రైవేటీకరించడం చేస్తున్నారని అన్నారు. జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్రంలో



మాట్లాడుతున్న ఎంఎల్‌సి లక్ష్మణరావు

అమలు చేయకుండా చూడాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు కల్పించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు తరగతులు విలీనం పేరుతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం తగదని, దీని ద్వారా బాల్యంలోనే విద్యార్థులు చదువుకు దూరం కావాల్సి పరిస్థితి నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు జి.గోపినాయక్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.రాజు, జిల్లా నాయకులు మన్మథ, నందిగామ ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పి.రవి వెంకట్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలలో భాగంగా పట్టణంలో ఆర్టీసీ డిపో గ్రౌండ్‌లో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బివి సాగర్ మెమోరియల్ జగ్గయ్యపేట ప్రీమియర్ లీగ్ 2023 ఫైనల్ మ్యాచ్ శుక్రవారం త్రినేత్ర, ఎఆర్ పోలీస్ మధ్య జరిగింది. ఈ పోటీల్లో మొదటి బహుమతి జగ్గయ్యపేట ఏఆర్ పోలీస్ టీం, రెండో బహుమతి త్రినేత్ర జగ్గయ్యపేట టీం, మూడో బహుమతి స్టార్ లెవెన్ చిల్లకల్లు టీం గెలుచుకున్నాయి. బహుమతులు మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ సుబ్బారావు, శ్రీ లక్ష్మీ ట్రాన్స్‌పోర్ట్ అధినేత శ్రీరామ్ ధనుంజయల వితరణతో అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురాం, జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్, మేకా వెంకటేశ్వర్లు, గింజుపల్లి రమేష్, ధూళిపాళ్ల లక్ష్మణరావు, కళ్యాణం బ్రదర్స్, షేక్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఆర్థిక అక్షరాస్యతను పెంచుకొని ముందుకు సాగినప్పుడే అభివృద్ధిని సాధించగలరని ఏపీ ఉన్నత విద్య రెగ్యులేటరీ మోనటరింగ్ కమిషన్ కార్యదర్శి ఆచార్య డి.సూర్యచంద్రరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల కామర్స్ అండ్ మేనేజమెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో 'ఫైనాన్షియల్ లిటరసీ ఫర్ యంగ్ సిటిజన్స్' పేరుతో 20 రోజులుగా వివిధ తరగతుల విద్యార్థులకు నిర్వహించిన వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమాన్ని ఆ కళాశాల సెమినార్ హాల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యచంద్రరావు మాట్లాడుతూ ఏ సమాజంలో ఆర్థిక అక్షరాస్యత అధికంగా ఉంటుందో ఆ దేశం అభివద్ధిపథంలో ముందుకు సాగుతుందన్నారు. దేశ జనాభాలో కనీసం 20 శాతం కూడా ఆర్థిక అక్షరాస్యత లేకపోవటం దురదష్టకరమన్నారు. ఆర్థిక క్రమశిక్షణ, అక్షరాస్యత లేకపోవటం వలనే శ్రీలంక, పాకిస్థాన్ వంటి దేశాల్లో ఆర్థిక సంక్షోభాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్స్ ట్రైనర్ సిహెచ్.విజయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా అదనపు అర్హతలను సంపాదించుకోవాలన్నారు. తద్వారా ఉపాధితో పాటు పారిశ్రామిక రంగాల్లోనూ స్థిరపడేందుకు అవకాశముటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు తొమ్మండ్రు శేషయ్య, తూనుకుంట్ల శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, విభాగాధిపతి డాక్టర్ ఆంజనేయశాస్త్రి, అధ్యాపకులు ఎన్ హేమంత్‌కుమార్, డాక్టర్ అరుణకుమార్, వీ శైలజ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సూర్యచంద్రరావు

యుటిఎఫ్ సమావేశాన్ని జయప్రదం చేయండి



తిరువూరులో...

ప్రజాశక్తి-తిరువూరు: ఈ నెల 22వ తేదీన నందిగామలో జరగనున్న యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చే యాలని యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా గౌరవాధ్యక్షులు మచ్చా శ్రీనివాస్ కోరారు. స్థానిక యుటిఎఫ్ భవనంలో జిల్లా కౌన్సిల్ సమావేశ ఆహ్వాన పత్రికలను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు డి.అపర్ణ, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎన్.ముత్తయ్య, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వినయ్‌కుమార్, ఎన్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో శుక్రవారం రాత్రి యుటిఎఫ్ జగ్గయ్యపేట మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి పులి శ్రీనివాసరావు మాట్లాడుతూ నందిగామలోని రైతుపేటలో జరిగే యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రథమ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం జిల్లా కౌన్సిల్ సమావేశాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జగ్గయ్యపేట మండల శాఖ ప్రధాన కార్యదర్శి అల్లిక నరసింహారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్‌వి సత్యనారాయణ, జె.సుదానంద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నందిగామ: ఈ నెల 22వ తేదీ యుటిఎఫ్ ఎన్టిఆర్ జిల్లా మొదటి కౌన్సిల్ సమావేశం, యుటిఎఫ్ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా శుక్రవారం రాత్రి నందిగామ గాంధీ సెంటర్లో యుటిఎఫ్ జెండాలు, తోరణాలు కార్యకర్తలు కట్టారు. దీంతో గాంధీ సెంటర్ నూతన శోభ సంతరించుకుంది. యుటిఎఫ్ జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు, నాయకులు జక్కనాచార్యులు, చిన్నం నరసింహారావు, వెంకటాద్రి, గంగరాజు, గడ్డం లక్ష్మీ నారాయణ, ప్రజా సంఘాల నాయకులు కటారపు గోపాల్, లాల్ సలామ్, గోపి నాయక్, హుస్సేన్ తదితరులు యుటిఎఫ్ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

జాతీయ బాలికా దినోత్సవం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మైలవరం ప్రాజెక్టు ఈలప్రోలు సెక్టార్ పరిధిలోని కొండపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో బాల్యవివాహలు విద్య పోషణ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సాంకేతిక యుగంలో దూసుకుపోతున్న నేటికి బాల్యవివాహలపై అవగాహన కల్పించాల్సి వస్తుందని అందరూ బెటే పఠావో బెటీ బచావో అనే నినాదాన్ని ముందుకు తీసుకువెళ్లాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జి.రమాదేవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఎమ్ఎస్‌కె పి.రమాదేవి, ఎఎన్ఎమ్ సుష్మిత తదితరులు పాల్గొన్నారు.

తిరుపతమ్మ ఆలయంలో బహిరంగ వేలం పాట

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో వివిధ రకాల బహిరంగ వేలం పాటల ద్వారా రూ.1.01 కోట్ల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఇఒ లీలాకుమార్ తెలిపారు. తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం బేడా మండపంలో శుక్రవారం ఆలయం వద్ద వివిధ రకముల వ్యాపారములు నిర్వహించుకోను లైసెన్స్ హక్కులకు బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. టెండర్ కం బహిరంగ వేలం పాటల ద్వారా అమ్మవారికి గత ఏడాది కంటే ఈ ఏడాది రూ.30.96 లక్షలు అదనంగా వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చెన్నకేశవరావు, గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి వి భూపాల్, ఆలయ ఎఇఒ ఉమాపతి పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-వత్సవాయి: మండలంలోని కన్నివేడు గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా కిషోర్ బాలికలకు డ్రాయింగ్, వ్యాసరచన, ఆటలపోటీలు నిర్వహించారు. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మొగిలి నాగభూషణం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కిషోర్ బాలికలకు మన సమయం ఇప్పుడు, మన హక్కులు, మన భవిష్యత్తు అనే విషయంపై అవగాహన కల్పించారు.

ఎన్‌ఫీల్డ్ మీటియోర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: రాయల్ ఎన్‌ఫీల్డ్ సరికొత్తగా సూపర్ మీటియోర్ 650 బైక్‌ను విడుదల చేసినట్లు ఐషర్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ సిద్దార్థ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 650 ట్విన్ ఇంజన్, కొత్త ఛాసీల సూపర్ వీటియోర్ రాయల్ ఎన్‌ఫీల్డ్ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంఉటుందని తెలిపారు. ప్రత్యేకంగా తయారుచేసిన డిజైన్ మోటార్ సైకిళ్ల పాత పరంపరను కొత్త శిఖరాలకు తీసుకువెళుతుందని తెలిపారు. రెండు ప్రత్యేక వేరియంట్లలో, ఏడు ఆకర్షణీయమైన వర్ణాలతో లభిస్తుందన్నారు. ఇప్పటికే బుకింగ్స్ ప్రారంభమయ్యాయని దగ్గరలోని డీలర్ ద్వారా వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు.

క్రోమాలో ఆఫర్లు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: టాటా గ్రూప్‌కు చెందిన క్రోమా ఎలక్ట్రానిక్స్ రిపబ్లిక్ డే సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి కుమార్ .కె. ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 19 నుండి 29వ తేదీ వరకు ఆఫర్లు వర్తిస్తాయని పేర్కొన్నారు. ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్లు, స్మార్ట్ వాచీలు, స్మార్ట్ టివిలు, సౌండ్‌బార్స్, హెడ్‌ఫోన్లు, స్పీకర్లు, ట్యాబ్‌లు, యాక్ససరీస్‌లపై ఈ ఆఫర్లు వరిస్తాయన్నారు. క్రోమా బ్రాండెడ్ ఉత్పత్తులు, ఇతర బ్రాండ్లు అయిన యాపిల్, శాంసంగ్, హెచ్‌పి, లెనోవా, రెడ్‌మి, ఒప్పో వంటి వాటిపై కూడా ఆఫర్లు ఉంటాయని తెలిపారు.

నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక లయన్స్ సేవా భవనంలో శుక్రవారం సజ్జా లలిత కుమారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో 60 మంది నిరుపేద మహిళలకు అన్నదానం, చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రిపురనేని సురేష్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు చాపరాల రాజా, సూరపనేని పరంధామయ్య, ఎం.సుధాకర్, దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



మహిళలకు చీరలు పంపిణీచేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

25న హుండీ లెక్కింపు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలోని వేమవరం గ్రామంలోని శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానంలో భక్తులు హుండీకి సమర్పించిన కానుకుల లెక్కింపు ఈనెల 25న నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సురేష్ బాబు తెలిపారు. దేవాదాయ, ధర్మాదాయశాఖ అధికారుల సమక్షంలో హుండీల లెక్కింపు జరుగుతుందని పేర్కొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

గుడ్లవల్లేరు మండల మాదిగ ఉపకులాల ఐక్యవేదిక సమావేశం ఈనెల 25న గుడ్లవల్లేరులోని వార్పు రోడ్డులో జరుగుతుందని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల సుధాకర్ తెలిపారు. స్థానిక సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన సుధాకర్ మాట్లాడుతూ 50 నుండి 80 శాతానికి రిజర్వేషన్ పెంచాలనీ, 41 సిఆర్పి ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ముల పేరయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు జుజ్జువరపు ప్రశాంతి, అద్దంకి మాణిక్యాలరావు, కాటూరి వినోదరావు, చాట్ల భాస్కరరావు, రావెళ్ల ప్రభాకరరావు, పరిశపోగు పోలయ్య, పాతకోటి రవి, మామిళ్ళ దీవెనరాజు, కాటూరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

యువగళాన్ని జయప్రదం చేయండి : రావి

గుడివాడ : ఈనెల 27 నుండి ప్రారంభం కానున్న జనం కోసం యువగళం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయను విలేకర్లతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 27 నుండి చేపట్టే జనం కోసం యువగళం పాదయాత్రకు ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలపాలన్నారు.



రంగుమారిన ధాన్యం కొనుగోలుకు చర్యలు

ప్రజాశక్తి-గన్నవరం

తడిచి, రంగుమారిన ధాన్యాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగోలు చేస్తున్నామని గన్నవరం వ్యవసాయశాఖ డివిజన్ ఎడిఎ ఎం.సునీల్, వ్యవసాయశాఖ అధికారిణి ఎన్.లక్ష్మి అన్నారు. గన్నవరం మండలంలోని సూరంపల్లి గ్రామ రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం వారు పరిశీలించారు. 28కె ద్వారా ఆర్ బి కే రైతులకు అందుతున్న సేవలకు సంబంధించిన రిజిస్టరు తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు విధానాన్ని పరిశీలించింది ఎఫ్ఆర్ఒ, సంచులు, తేమ శాతం రిజిస్టర్లను పరిశీలించారు.

అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత : సింహాద్రి

ప్రజాశక్తి-అవనిగడ్డ


గ్రామ స్వరాజ్యానికి ప్రతిరూపంగా సచివాలయాలు నిలుస్తున్నాయని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. అవనిగడ్డ మండలం వేకనూరు గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. రమేష్‌బాబు మాట్లాడుతూ సిఎం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ యువ నాయకులు సింహాద్రి వికాస్ బాబు, వైసిపి అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు వర్రే నరేష్‌బాబు, గ్రామ పార్టీ కన్వీనర్ తుంగల వేణుగోపాలస్వామి, తుంగలవారి పాలెం సర్పంచ్ వాసుదేవరాజు, నాయకులు గరికిపాటి కృష్ణారావు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తే విజయం తథ్యం

ప్రజాశక్తి-ఉయ్యూరు

జీవితంలో ఎవరైనా విజయం సాధించాలంటే ప్రణాళికాబద్ధమైన కృషి, ఏకాగ్రత, పట్టుదల అవసరమని ప్రముఖ సైకాలజిస్టు తేజావతి అన్నారు. ఏజీఅండ్ఆర్ఎస్ఎస్ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు ఎపి యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం-కెరీర్ గైడెన్స్‌పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి తేజావతి మాట్లాడుతూ మనస్సు నిశ్చలంగా ఉండటానికి యోగా, మెడిటేషన్ వంటివి అలవర్చుకోవాలన్నారు. యువజన సర్వీసుల శాఖ ఉమ్మడి కృష్ణాజిల్లా అసిస్టెంట్ మేనేజర్ ఎం.నాగేశ్వరరావు మాట్లాడుతూ కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తూ కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పాజిటివ్ థింకింగ్ అలవర్చుకోవాలన్నారు. దాని ద్వారా జీవితంలో ఎదురయ్యే ఏ సమస్యనైనా సులభంగా పరిష్కరించకుంటూ చక్కని భవిష్యతు బాటలు వేసుకోవాలన్నారు. మంచి ప్రవర్తన, ఏకాగ్రత, పట్టుదలతో దేనినైనా సాధించొచ్చునని సైకాలజిస్టు జగదీశ్ సూచించారు. లక్ష్యాన్ని ఏర్పరుచుకుని సాధనకు క్రమశిక్షణ, పట్టుదల, కృషితో సాధించాలని అర్థశాస్త్ర అధ్యాపకుడు ఎస్కే నజీరుద్దీన్ పేర్కొన్నారు. వ్యక్తిత్వ వికాసం ఆవశ్యకతను కళాశాల డైరెక్టర్ జీజేపీ వినయ్ కుమార్, ప్రిన్సిపాల్ బుచ్చిరెడ్డి వివరించారు.



మాట్లాడుతున్న తేజావతి

రేపు జాబ్‌మేళా

గన్నవరం : నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీయువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీ సుమారు 35 కంపెనీల ప్రతినిధులతో ముఖాముఖి ఇంటర్వ్యూలు ఏర్పాటు చేశారని శుక్రవారం పార్టీ కార్యాలయ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. బాపులపాడు మండలంలోని నిరుద్యోగ యువతీయువకులకు ఆదివారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ బాపులపాడు పట్టణంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఇంటర్వ్యూలు జరుగుతాయని పేర్కొన్నారు.

క్రిమిసంహారాలు అతిగా వాడొద్దు

ఉంగుటూరు : అవసరానికి మంచి రసాయనాలైన క్రిమి సంహారక మందులను పిచికారీ చేయొద్దని మండల వ్యవసాయ అధికారి వి.హరీష్ కుమార్ కోరారు. ఉంగుటూరు మండలంలోని చికినాల గ్రామంలో వివిఎలకు పొలంబడి కార్యక్రమంపై శిక్షణా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఎఇఒ దుర్గా నాగేశ్వరావు,16 మంది వివిఎలతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.మినుము పంటలో విత్తన ఎంపిక, విత్తన శుద్ధి, కలుపు మందులు, తెగుళ్లు మరియు పురుగుల గురించి వివరించారు. బూడిద, తుప్పు వంటి తెగుళ్లు కన్పిస్తున్నాయన్నారు. పురుగు ఉధృతి పెద్దగా లేనందున ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.



జ్యోతి పాలిటెక్నికల్ ప్రాంగణ ఎంపికల్లో 32 మందికి ఉద్యోగాలు

ఉయ్యూరు : శ్వాన్ ఎన్విరాల్మెంటల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కలవపాముల శ్రీజ్యోతి పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 32 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. కంపెనీ డైరెక్టర్ డీజేఎన్ చారి, డిప్యూటీ జనరల్ మేనేజర్ డి.కార్తీక్, సీనియర్ మేనేజర్ ఎ.క్రాంతి బృందం ఇంటర్వ్యూలు జరిపింది. ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, కంప్యూటర్స్, మెకానికల్, ఆటోమొబైల్ ఇంజనీరింగ్ విద్యార్థులు 65 మంది హాజరుకాగా వారిలో 32 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరికి సంవత్సరానికి రూ.1.8 లక్షలు వేతనంతో పాటు, మెడికల్, ట్రాన్స్‌పోర్టు సౌకర్యంతో పాటు భోజన వసతితో కూడిన ప్రయోజనాలు కంపెనీ కల్పిస్తుందని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ పి.వంశీకృష్ణ, విభాగాధిపతులు ప్రతాప్, రమేష్, నాగరాజు, సందీప్ అభినందించారు.

రగ్బీ జిల్లా బాల బాలికల జట్ల ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం

కృష్ణాజిల్లా అండర్ 19, అండర్- 17 బాలబాలికల రగ్బీ జిల్లా క్రీడా ఎంపికలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముస్తాబాద్‌లో శుక్రవారం జరిగాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వి.సుబ్బారావు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నాయకులు చందు, అనిల్ కుమార్ క్రీడాకారుల ఎంపిక పోటీలు జరిపారు. ఉమ్మడి కృష్ణాజిల్లా నలుమూలల 400 బాల బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. 150 మంది బాలికలు, 250 మంది బాలురు ఉన్నారు. 40 పైగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి ప్రాతినిత్యం వహించారు. క్రీడా జట్లు ఈ నెల 29 నుండి కర్నూలు జిల్లా నందికొట్కూరులో జరిగే రాష్ట్ర స్థాయి. రగ్బీ ' పోటీలకు హాజరవుతారని వివరించారు. పాఠశాల పి ఈ టి కె.వి . రామారావు అహర్నిశలూ కృషి చేశారని పేర్కొన్నారు. హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు కెవిఆర్ కిషోర్ పాల్గొన్నారు.



5న నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష : డిఇఒ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

2022-23 విద్యాసంవత్సరానికిగాను ఫిబ్రవరి 5న నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తాహెరా సుల్తానా ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ పరీక్ష జరుగుతుందన్నారు. ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్ సైట్ www.bse.ap.gov.in లో తమ హాల్‌టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. పైన పేర్కొన్న వెబ్‌సైట్‌లో లాగిన్ అయి తమ పాఠశాల సంబంధించిన విద్యార్థుల హాల్ టిక్కెట్లను డౌన్లోడ్ చేసి విద్యార్థులకు అందజేయాల్సిందిగా ప్రభుత్వ పరీక్షల సంచాలకులు డి.దేవానందరెడ్డి తెలియజేశారని పేర్కొన్నారు.

రీసర్వేను విజయవంతం చేయాలి

పమిడిముక్కల సర్వేయర్ బేతపూడి శ్యామ్‌ప్రకాష్ మణికుమార్

ప్రజాశక్తి-పమిడిముక్కల

మండలంలో రీసర్వే పూర్తిగా జరగటానికి చర్యలు తీసుకోవటం ద్వారా విజయంతానికి కృషిచేయాలని పమిడిముక్కల సర్వేయర్ బేతపూడి శ్యామ్‌ప్రకాష్ మణికుమార్ కోరారు. మండలంలోని ఆగినపర్రు, వీరంకి, ఐనంపూడి, హనుమంతపురం, కోడేరు గ్రామాల్లో సర్వే ఆఫ్ ఇండియా హైదరాబాద్ వారిచే జెసిపి సర్వే జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ రీసర్వేను చేపట్టిందన్నారు. పమిడిముక్కల తహశీల్దార్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో సచివాలయ సర్వేయర్ బృందం ఆధ్వర్యంలో రీసర్వే వేగవంతంగా జరుగుతోందరన్నారు. రీసర్వేపై అనుమానాలు, అపోహలు ఉంటే స్థానిక సచివాలయాలు, లేదా మండల కార్యాలయాన్ని సంప్రదించొచ్చునన్నారు. జిల్లాలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లో భూహక్కు పత్రాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ అధికారులను ఆదేశించారన్నారు.



కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ రిటైర్డు ఉద్యోగుల సమావేశం

ప్రజాశక్తి - విజయవాడ : ఎంజి రోడ్డులోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో శుక్రవారం విశ్రాంత ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గ్రంథాలయ ఛైర్‌పర్సన్ టి.జమల పూర్ణమ్మ, కార్యదర్శి వి.రవి కుమార్ హాజరయ్యారు. రిటైర్డ్ ఉద్యోగుల ప్రతినిధి టి.బోడిస్వామి, నారాయణ, వేంకటేశ్వర్లు, గ్రంథాలయ సిబ్బంది బి.విజయకుమార్, శ్రీదేవి పాల్గొన్నారు.



IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE ELURU W.G.DIST
MVOP.355/2022

Between:
Pasupuleti Yesumma and Others
...Petitioners
And
Maganti Sivaiah and Others
...Respondents

1st Respondent:
Maganti Sivaiah,
S/o.Bramanandam, Driver of APSRTC, Bus No.AP 11Z 7531,
D.No.7-59, BC Colony,
Uppaluru(V), Kankipadu (M), K.R.Dist.

పై నంబరునందు 1st Respondent అయిన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపిన పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున ది.30-1-2023న ఉదయం 10.30 ని॥లకు మీరు గాని, మీ తరుపు లాయరు గారు గాని, పైకోర్టు వారి ఎదుట హాజరు కాగలరు. లేని యెడల పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా : 30-1-2023

Eluru Venkateswara Rao
Eluru Sesha Mahesh Babu
Advocates, Eluru, W.G.Dt.
Cell:94401 88677

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT GUNDIVADA
IA NO: 323/2021 in OS.No; 189/2021

Between: Muppidi Abhinava Ishan
Being Minor Rep by his Mother/ Guardian
Muppidi Sujani @ Kothagundi Sujani
... Petitioner/ Plaintiff
and
Muppidi Jagan Mohan Rao
and Three others
... Respondants/Dependants

R4/D4 Dogiparthi Anusha,
W/o Suntosh Bushan,
Hindu, Age 30 Years, House Wife,
C/o M.Jagan MohanRao, Hindu, Age 52 Years, R/o Karnam Street, Pamarru
Pamarru Mandal, Krishna District.

పై నెంబరు దావాని వాది, ప్రతివాదులపై దాఖలు చేయగా 4వ రెస్పాండెంట్ / 4వ ప్రతివాది పిటిషనులోని నోటీసు మరియు దావాలోని సమన్లు నిమిత్తం ది.30-01-2023కి వాయిదా అయివున్నది. అరోజు ఉదయం 10.30ని॥లకు కోర్టుకి స్వయంగాగాని, ప్లీడరుగారు ద్వారా గాని వచ్చి ఆక్షేపణలు వున్నయెడల కోర్టు ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లెనియెడల మీకు పరోక్షముగా తీర్మాచేయుదురు

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

Place: Gudiwada
Date: 20-01-2023

CH.Venkata Ramana,
Advocate, Gudivada,
Cell: 9985091910

BEFORE THE HON'BLE PRESIDENT: DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION FORUM-I, AT: VISAKHAPATNAM
C.C. 285/2022

Between:
Dr. T. Narayana Rao
...Complainant
And:
Bavithaa Business Solutions Pvt. Ltd., Vijayawada
...Opposite Party

NOTICE

To,
Opposite Party:
Bavithaa Business Solutions Pvt. Ltd.,
Rep. by its Chairman
Babu Vivaram,
Hindu, age 40 years,
Regd. No.113161, Nr. (CIN)
U63030 AP 2009 PT No.113161.
D.No.6-45, Rayanapadu,
Vijayawada-521241,
Krishna District.

Please take notice that the above named complainant filed the above C.C. against you and the matter stands posted to **27-01-2023** for your appearance. You are hereby directed to appear before the Hon'ble Forum either in person or through duly instructed Advocate on **27-01-2023** at **10:30 A.M** in the above Hon'ble Forum to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

KATTA SRINIVASA RAO,
Advocate
Visakhapatnam, Cell: 9440346267.

మహారాజశ్రీ నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
IA.No.264/2022 IN O.S.No.9/2021

Between:-
మాగంటి ప్రసాదరావు..పిటిషనర్/వాది
మరియు
మాగంటి లక్ష్మయ్య మరియు 10 మంది
.... రెస్పాండెంట్‌లు /ప్రతివాదులు

ప్రతివాదులు/రెస్పాండెంట్‌లు :-
R6.మాగంటి లక్ష్మి D/o రాధాకృష్ణమూర్తి వయస్సు 30 సం..లు, గృహిణి, నక్కలంపేట గ్రామం, కంచికచర్ల మండలం,ఎన్‌టిఆర్ జిల్లా
R7.సన్నపురెడ్డి రామాంజనేయరెడ్డి, తండ్రి అంజిరెడ్డి, హిందు, వయస్సు 60 సం..లు, వ్యవసాయం, 76-14-226/1, టీచర్స్‌కాలనీ, భవానిపురం పోస్ట్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా.
R9.మార్రం చంద్రశేఖర్, తండ్రి వెంకటేశ్వర్లు, హిందు, వయస్సు 37 సం.లు, డోర్ నెం.58-3-15, అచ్చమ్మ వారివీధి, పటమట, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా.
R10.దానబోయిన కుమారి, భర్త దానబోయిన శ్రీనివారావు, హిందు, వయస్సు 45 సం.లు, నర్రకొండూరు గ్రామం, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా.
R11.దానబోయిన సాయి కుమార్, తండ్రి లేటు శ్రీనివాసరావు, హిందు, స్టూడెంట్ , 21 సం.లు, నర్రకొండూరు గ్రామం, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో రెస్పాండెంట్‌లకు కోర్టు నుంచి నోటిసులు నిమిత్తము ఎన్నిమార్లు కట్టినను సదరు నోటిసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున ది.31.1.2023వ తేదీన ఉదయం గం.10.30 ని.లకు మీరుకాని, మీ తరుపున న్యాయవాది కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయగలరని, లేని యెడల శ్రీకోర్టు వారు మీకు పరోక్షంగా తీర్మానించెదరని ఇందు మూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

తేదీ : 31.1.2023
ఇట్లు
నందిగామ,
19.1.2023.
భండారు శుభాకరరావు,
న్యాయవాది, నందిగామ

మహారాజశ్రీ నందిగామ 16వ అదనపు జిల్లా కోర్టులో
O.S.No.9/2021

Between:-
మాగంటి ప్రసాదరావు...వాది
మరియు
మాగంటి లక్ష్మయ్య మరియు అందరు...ప్రతివాది

ప్రతివాదులు :
D7.సన్నపురెడ్డి రామాంజనేయరెడ్డి తండ్రి అంజిరెడ్డి, 76-14-226/1, టీచర్స్ కాలనీ, భవానిపురం పోస్ట్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా.
D9.మారం చంద్రశేఖర్, తండ్రి వెంకటేశ్వర్లు, డోర్.నెం.58-3-15,అచ్చమ్మ వారి వీధి 1.పటమట, విజయవాడ,ఎన్‌టిఆర్ జిల్లా.

పైనెంబరు దావాలో ప్రతివాదులకి కోర్టు నుంచి దావా సమన్లు కొరకు ఎన్నిమార్లు బేటాలు కట్టినను, సదరు దావా సమన్లు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున, ది.31.3.2023 తేదీన ఉదయం గం.10.30 ని.లకు మీరు కాని, మీ తరపున న్యాయవాది కాని హాజరై, మీ ఆక్షేపణలు తెలియజేయగలరని, లేని యెడల శ్రీ కోర్టు వారు మీకు పరోక్షముగా తీర్మానించెదరని ఇందు మూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

తేదీ :31.3.2023.
సమయం ఉదయం.గం.10.30 ని.లకు
ఇట్లు
నందిగామ,
19.1.2023.
భండారు శుభాకరరావు,
న్యాయవాది, నందిగామ

మహారాజశ్రీ నందిగామ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
S.O.P.No.5/2022 (Succession O.P.)

Between :-
1.పాపోలు వెంకట సాంబశివరావు
2.చెరుకూరి పూజిత
3. పెర్ని సామ్రాజ్యం ....పిటీషనర్స్
మరియు
నిల్ .... రెస్పాండెంట్

పై నెంబరు పిటిషిన్‌లో పిటీషనర్స్ తల్లిదండ్రులు అయిన పాపోలు వెంకటేశ్వర్లు , పాపోలు సరస్వతి అను వార్లు వారి జీవిత కాలంలో stars multipurpse co-operative society ltd. జగ్గయ్యపేట బ్రాంచి నందు 2017లో డిపాజిట్లు చేసి యున్నారు. వారు ఇరువురు ది.2.2.2019వ తేదీన పాపోలు వెంకటేశ్వర్లు, మరియు పాపోలు సరస్వతి గారు 20.3.2023వ తేదీన ఇంటేస్టుటుగా మరణించినారు. వారికి పై పిటీషనర్లు వారసులు అయి ఉన్నందున సదరు నగదు నిమిత్తము పై వారు పై కోర్టులో పిటీషన్ దాఖలు చేసి ఉన్నారు. దానిపై ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట ది.3-2-2023వ తేదీన ఉదయం గం.10.30.ని.లకు హాజరై అభ్యంతరములు తెలియజేయగలరు.

సమయం : ఉదయం గం.10.30ని.లకు,
తేదీ 3-2-2023, కోర్టు : నందిగామ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, నందిగామ.
ఇట్లు
నందిగామ,
19.1.2023.
భండారు శుభాకరరావు,
న్యాయవాది, నందిగామ

గ్రామ పంచాయితీ కార్యాలయము, గుడ్లవల్లేరు

టెండర్ ప్రకటన

ఆర్.ఓ.సి.నెం: **10/2023** — తేది : **:18.01.2023**

కృష్ణా జిల్లా, గుడ్లవల్లేరు మండలము ,గుడ్లవల్లేరు గ్రామ పంచాయితీకి 2023-24 సంవత్సరానికి కావలసిన ప్రజారోగ్య సామాగ్రి, PWS సామాగ్రి, స్టేషనరి సరఫరా చేయుటకుగాను ది.27.01.2023 వ తేది ఉదయం 11.00 గం .ల నుండి మధ్యానం 1.00 గంట వరకు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు పంచాయితీ కార్యదర్శి వారిచేగాని,లేదావారి అనుమతి పొందిన వారిచేగానిసీల్డు టెండర్లు స్వీకరించబడును.అదే రోజు మధ్యానం 3.00 గం.లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును.టెండరుదార్లు నిర్ణీత డిపాజిట్ చెల్లించి సీల్డు టెండర్లు దాఖలు చేయవలెను .డిపాజిట్ లేని టెండర్లు తిరస్కరించబడును .మిగిలిన విషయములు యీ కార్యాలయ పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ .నెం	పని వివరము	పనిచేయు కాలము	రిమార్కులు
1	ప్రజా రోగ్య సామాగ్రి	01.04.2023నుండి 31.03.2024వరకు	రూ.5000/-లు
2.	పంపుల సామాగ్రి	01.04.2023నుండి 31.03.2024వరకు	రూ.5000/-లు
3	స్టేషనరి	01.04.2023నుండి 31.03.2024వరకు	రూ.5000/-లు

గమనిక : పంచాయితీ నిధుల నిల్వలను బట్టి బిల్లులు చెల్లించబడును.
మెటీరియల్ నాణ్యత లేని యెడల సరుకు తిప్పి పంపబడును.

సం/- ప్రత్యేక అధికారి
గ్రామపంచాయతీ, గుడ్లవల్లేరు

సం/- పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, గుడ్లవల్లేరు.

గ్రామపంచాయతీ కార్యాలయము, గుడ్లవల్లేరు

ఆర్ఓసి నెం.**09/2023** — తేది : **18-01-2023**

కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, గుడ్లవల్లేరు గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ నుదహరించిన పనులు ది. 01-04-2023 నుండి ది. 31-03-2024 వరకు అనగా ఒక సం॥ కాలమునకు పనిచేయుటకుగాను ది. 27-01-2023వ తేదీ శుక్రవారం ఉదయం 10-00 గం.ల నుండి 01-00 గంటల వరకు గ్రామపంచాయతీ కార్యాలయము వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు ఉదయం గం.03-00 లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు లేదా హామీపత్రము చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్వ షరతులకు లోబడి లేబర్ ఆఫీసర్ - యన్.యం.ఆర్. డైలీ రేటుకు అనుసరించి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పనిపేరు	పనిచేయు కాలము	ధరావత్తు లేదా హామీపత్రము
1.	పారిశుధ్య పనులు నిర్వహించుటకు 30 మందిని సరఫరా 20 మంది పురుషులు, 10 స్త్రీలు (20+10) = 30	ది.01-04-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.5000/-లు లేదా హామీపత్రము
2.	నీటి సరఫరా నిర్వహణకు-2 (ఇద్దరు) ఆపరేటర్లు	॥	రూ.5000/-లు లేదా హామీపత్రము
3.	నీటి సరఫరా నిర్వహణ సహాయకులు-5 (ఐదుగురు)	॥	రూ.5000/-లు లేదా హామీపత్రము
4.	పారిశుధ్య ట్రాక్టర్-2, వ్యాను నడుపుటకు-1 (మొత్తం ముగ్గురు) డ్రైవర్లు కావలెను. (లైసెన్సు తప్పనిసరి)	॥	రూ.5000/-లు లేదా హామీపత్రము
5.	వీధి దీపములు అమర్చుటకు స్విచ్‌బోర్డు ఆపరేటర్-1 (ఒక వ్యక్తి	॥	రూ.5000/-లు లేదా హామీపత్రము

నోట్:-1 ప్రసుతము పనిచేయుచున్న వారికి, చేయించుచున్న వారికీ ప్రథమ ప్రాధాన్యత ఇవ్వబడును. 2) పనిచేయు వారికి, టెండరుదారునికి వయస్సు 58 సం॥లు లోపు ఉండవలెను. 3) పంచాయతీ నిధులు నిల్వలను బట్టి సొమ్ము చెల్లింపు జరుగును. 4) గ్రామపంచాయతీ కార్యదర్శి వారు చెప్పిన పనిచేయవలెను. రోజుకు 8 (ఎనిమిది) గంటలు పనిచేయవలెను. (5) టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. (6) సంబంధిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. దానికి లోబడి టెండర్లు దాఖలు చేయవలెను.

సం/- ప్రత్యేక అధికారి
గ్రామపంచాయతీ, గుడ్లవల్లేరు

సం/- పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, గుడ్లవల్లేరు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
Dispute.No. 67 of 2022

M/s. Vajrankura Chit Funds Pvt.Ltd., Nellore, rep by its Legal Officer **Md. Gouse Mohiuddin** being authorized person.
... Disputant.
Versus
1. Gadde Vinod Kishore
and 2 Others ... Opponents

Notice

To,
Opp-2. **Velagapudi Vamsi Krishna,** S/o **Rama Chandra Bose**, Occ: Business, R/o D.No. 32-13-9, Near Sivalayam, Moghalraj Puram, Vijayawada (Urban), Krishna District - 520010.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నా రు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే27-01-2023** దికి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

అరిగెల నాగేంద్రసాయి, బి.ఎ., బి.ఎల్.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
Dispute.No. 142 of 2020

M/s. Vajrankura Chit Funds Pvt.Ltd., Nellore-1, rep by its Legal Officer **Md. Gouse Mohiuddin** being authorized person.
... Disputant.
Versus
1. Gadde Vinod Kishore
and Others ... Opponents

Notice

To,
Opp-2.**Chittibomma Venkateswara Rao,** S/o **Narasimha Rao**, Occ: Junior Asst. E.S.I. Dispensary, Kondapally, Krishna Dist. R/o D.No: 58-6-20, Karanam Gari Bazar, Patamata, Vijayawada - 520010.
Opp-3.**Gondela Lakshman,** S/o **China Ramulu**, Occ: Junior Plant Attendant, Dr. Narla Rao Thermal Power Station, Konda pally, R/o SG-3 "B" Colony, Kondapally Village, Kondapally Mandal, Krishna Dist.
Opp-4. **Shaik Khadeer Babu,** S/o **Sk. Masthan Basha,** Occ: Business, R/o D. No.22/830/1, D.No.22/8301, Dycus Road, Big Bazar, Nellore City, Nellore Dist.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నా రు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే27-01-2023** దికి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

అరిగెల నాగేంద్రసాయి, బి.ఎ., బి.ఎల్.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
Dispute.No. 251 of 2021

M/s. Vajrankura Chit Funds Pvt.Ltd., Nellore-2, rep by its Legal Officer **Md. Gouse Mohiuddin** being authorized person.
... Disputant.
Versus
1. K. Narayana Rao
and Others ... Opponents

Notice

To,
Opp-1. **Kovelakuntla Narayana Rao,** S/o **K. Peda Narasaiah,** Occ: Ch. Os, Electrical, South Central Railway, Vijayawada, E.No. 24409684293, R/o H.No: 42-2/1-144, 1st Line, Devi Nagar, Vijayawada-3, Krishna Dist.
Opp-2. **Bayye Yedukondala Sri Hari,** S/o **B. Nakuludu,** Occ: Loco Pilot (Pass) CCC / TR / BZA. E.No. 24409684335. R/o Rly. Q. No: 540F, Loco Colony, Near:- Railway Station, Vijayawada, Krishna Dist.
Opp-3. **Yarajarla Suresh Babu,** S/o **Y. Subba Rao,** Occ:C.C. (Booking) Commercial, South Central Railway, Vijayawada. E.No.24409811230. R/o H.No.18-11-24/19-1, Khudus Nagar, 5th Line, Near:- diesel Loco Shed, Vijayawada, Krishna Dist.
Opp-4. **Kuncham Ramulu,** S/o **K. Kondaiah,** Occ: Pointman-A, SMR/O/PVD. E.No.2441J120240. R/o Rly. Q.No: 615 L, Winchipeta, Ramgopal Street, Vijayawada-520001.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నా రు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే27-01-2023** దికి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.వి.ఎల్.నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
Dispute.No. 250 of 2021

M/s. Vajrankura Chit Funds Pvt.Ltd., Nellore-2, rep by its Legal Officer **Md. Gouse Mohiuddin** being authorized person.
... Disputant.
Versus
1. Kovelakuntla Muthyala Rani
and Others ... Opponents

Notice

To,
Opp-2. **Kovelakuntla Narayana Rao,** S/o **K. Peda Narasaiah,** Occ: Ch. Os, Electrical, South Central Railway, Vijayawada, E.No.24409684293, R/o H.No:42-2/1-144, DRWA-156-D,1st Line, Devi Nagar, Vijayawada-3, Krishna Dist.
Opp-3. **Bayye Yedukondala Sri Hari,** S/o **B. Nakuludu,** Occ: Loco Pilot (Pass) CCC / TR / BZA. E.No. 24409684335. R/o Rly. Q. No: 540F, Loco Colony, Near:- Railway Station, Vijayawada, Krishna Dist.
Opp-4. **Srimath Thirumala Pallerlamudi Sarath Chand,** S/o **Venkateswarlu,** Occ: JE-1(TRS), Elec.Dept. South Central Railway, E.No. 2421G060463, R/o H.No. 20-6-30/8, 1st lane, R.L. Peta, Vijayawada -520001.
Opp-5. **Yarajarla Suresh Babu,** S/o **Y. Subba Rao,** Occ:C.C. (Booking) Commercial, South Central Railway, Vijayawada. E.No.24409811230. R/o H.No.18-11-24/19-1, Khudus Nagar, 5th Line, Near:- diesel Loco Shed, Vijayawada, Krishna Dist.

పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నా రు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే27-01-2023** దికి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.వి.ఎల్.నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

టిడిపి మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా అజ్మతుల్లా

ప్రజాశక్తి-ఉయ్యూరు

తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా ఉయ్యూరుకు చెందిన సయ్యద్ అజ్మతుల్లా(బాబు) నియమితులయ్యారు. ఎంతోకాలంగా పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తూ విశిష్ట సేవలందిస్తున్న తన సేవలను గుర్తించి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం



చంద్రబాబును కలిసిన అజ్మతుల్లా

సంతోషకరమని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో పార్టీ పదవి ఇచ్చి బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడును కలిసి కృతజ్ఞతలు తెలియజేసిట్లుగా బాబు పేర్కొన్నారు.

యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ విభాగం కోఆర్డినేటర్ ఇ.వీరకుమారి ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కెవి శాంతకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అవనిగడ్డ సిఐ జి.శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ర్యాగింగ్ నిరోధక చట్టాలు, శిక్షల గురించి వృత్తిపరంగా తన అనుభవాలు వివిధ సందర్భాలలో ర్యాగింగ్ కు పాల్పడిన వారు కోల్పోయిన జీవితాల గురించి వివరించారు. డాక్టర్ కేవీ రవితేజ మాట్లాడుతూ విద్యార్థులు ర్యాంగింగ్ జోలికి వెళ్లొద్దన్నారు. తద్వారా తమ జీవితాలు నాశనమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి బి సంధ్య శ్రీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజనాల అంకారావు, ఎం.వెంకటేశ్వరరావు తోపాటు పలువురు సీనియర్, జూనియర్ విద్యార్థులు మాట్లాడారు. విద్యార్థుల చేత యాంటీ ర్యాగింగ్‌పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులతో పాటు విద్యార్థులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐ జి.శ్రీనివాస్

ఆర్‌సిఎం చర్చి ప్రతిష్టా మహోత్సవం

అవనిగడ్డ : మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలో ఆర్సీఎం చర్చిలో శుక్రవారం చర్చి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచారణ గురువులు పాదర్ గోట్రు సురేష్ బాబు, పాదర్ మండపాటి లూయిస్ రాజు, పాదర్ గోరంట్ల దత్తు పాల్గొని దివ్య బల్లి పూజ నిర్వహించారు. అన్నదానాన్ని నిర్వహించారు. గ్రామ సంఘ పెద్దలు మెరుగు ప్రసాద్, గుంటూరు జోజి, కర్ర శ్రీనివాసరావు, పెనుమాక వెంకట్‌నాథ్, పెనుమాక చంటి, మరియదళ సభ్యులు కర్ర నిర్మల, కర్ర శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

గన్నవరం

రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని వాహన చోదకులకు ట్రాఫిక్ ఎస్ఐ వై.దుర్గారావు సూచించారు. శుక్రవారం గన్నవరంలో యువకులు ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రోడ్డుపై వాహనం తోలేటప్పుడు ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ప్రాణానికి ముప్పు వస్తుందన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడే కంటే ముందుగానే జాగ్రత్త పడితే మంచిదన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తే కొన్ని ఇబ్బందులను అధిగమించొచ్చునన్నారు. మితిమీరిన వేగంతో ప్రయాణిస్తే ప్రమాదాల్లో ప్రాణాలు పోయే పరిస్థితులు ఉంటాయన్నారు. యువకులు బైకుల మీద వేగంగా వెళ్లకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ దాసు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

గన్నవరం (హనుమాన్‌జంక్షన్) : బాపుల పాడు మండలంలోని బిల్లనపల్లి గ్రామంలోని వల్లి దేవా సేవా సమితి సుబ్రహ్మేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టకు ఆర్థిక సహాయం అందజేసినట్లు రాజా వాసిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం విజయవాడలోని ట్రస్ట్ కార్యాలయంలో ట్రస్ట్ అధినేత వాసిరెడ్డి మనోజ్‌కుమార్‌ని గ్రామస్తులు కలిసి విగ్రహ ప్రతిష్ట గురించి తెలిపారు. వెంటనే స్పందించిన ట్రస్ట్ అధినేత వాసిరెడ్డి మనోజ్ కుమార్ దేవాలయ నిర్వహకులకు చెక్కు రూపంలో రూ.99,999 నగదు, 625 కేజీల బియ్యాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రవంతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత వీరమాచినేని సత్యప్రసాద్, రాజా వాసిరెడ్డి ట్రస్ట్ అభిమాని జాస్తి భూపతిరావు, బిళ్లనపల్లి గ్రామస్తులు మాదాల శ్రీనివాసరావు, వెలివేల వెంకటేశ్వరరావు, పెనిమెళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణకు సత్కారం

గుడివాడ : గుడివాడ పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన వడ్లాది మురళీకృష్ణను రాష్ట్ర బిసి సంఘ నాయకులు శుక్రవారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావులకొల్లు వెంకటమల్లేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అగస్తి ఆదివిష్ణు, నియోజవర్గ అధ్యక్షులు దారం నరసింహారావు, ప్రధాన కార్యదర్శి తమ్మ రమేష్, ఉపాధ్యక్షులు నైనవరపు శేషుబాబు, రెడ్డి రామ్‌సాగర్, లోయ రాధాకష్ణ, రంగారావు, నీల బసవనాగన్న, నాయకులు బండారు రాధాకృష్ణ, మన్యం వీరరాఘవులు, బాబి తదితరులు పాల్గొన్నారు.



గుడివాడ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణను సత్కరిస్తున్న బిసి సంఘం నాయకులు

21 మంది మున్సిపల్ కమిషనర్లపై చర్యలు

కలెక్టర్‌కు లోకాయుక్త ఆదేశం

ప్రజాశక్తి-ఉయ్యూరు

21 మంది నగర పంచాయతీ కమిషనర్లు, 12 మంది టౌన్ ప్లానింగ్ అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శిని రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి ఆదేశాలు జారీచేశారు. లోకాయుక్త ఇన్వెస్టిగేషన్ డిప్యూటీ డైరక్టర్ పి.రాజకుమార్ చర్యలు కోరుతూ ఆదేశాలు జారీచేశారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ నివేదికను కూడా నగరపంచాయతీ అధికారులు పట్టించుకోలేదని లోకాయుక్త పేర్కొన్నారు. నగరపంచాయతీలో రూ.7,19,59,500 వసూలుకు సంబంధించిన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల నివేదికపై, 2012 నుండి ఇప్పటివరకు పనిచేసిన ఉయ్యూరు నగరపంచాయతీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు ఉద్దేశ్యపూర్వకంగానే చర్యలు తీసుకోలేదనిరాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి పేర్కొన్నారు. ఇప్పటివరకు పనిచేసిన 21 మంది నగరపంచాయతీ కమీషనర్లు, 12 మంది టౌన్ ప్లానింగ్ అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాల్సిందిగా రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించారు. ఉయ్యూరుకు చెందిన సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ నివేదికపై సంబంధిత నగరపంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవటంలేదని రాష్ట్ర లోకాయుక్త ఫిర్యాదు చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆర్‌డిఒ పరిశీలన

ప్రజాశక్తి ఘంటసాల

మండల పరిధిలో క్షేత్రస్థాయిలో ధాన్యం సేకరణను ఆర్డీవో ఐ.కిషోర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మిల్లర్లకు పలు సూచనలు చేశారు. ఘంటసాల, తాడేపల్లి గ్రామాల్లోని రైసు మిల్లులను తనిఖీ చేసి రైతుల నుండి ధాన్యం సేకరిస్తున్న తీరును మిల్లర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిట్టూర్పు రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసి రైతులకు అందుతున్న సేవలు గూర్చి మాట్లాడారు. పొలాల్లోని ధాన్యం రాశులను పరిశీలించారు. రైతుల నుంచి రంగుమారిన, మొలక వచ్చిన ధాన్యాన్ని మరింత ఎక్కువ రేటుకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. రంగుమారిన ధాన్యాన్ని తహశీల్దార్ కార్యాలయంలో పరిశీలించి నేరుగా మిల్లర్లు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.రామా నాయక్, ఏవో వి.మురళీకృష్ణ, వీఆర్వోలు, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

నేడు లారీ యాజమానుల సంఘం నిరసన

ప్రజాశక్తి-గుడివాడ

రాష్ట్ర ప్రభుత్వం లారీలపై విపరీతంగా పన్నులు పెంచటాన్ని నిరశిస్తూ శనివారం పట్టణంలో నిరసనగా ర్యాలీ నిర్వహించనున్నట్లు పట్టణ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గుత్తా శివరామకృష్ణ(చంటి), ఆర్.బి.ఆర్ ప్రసాద్ వెల్లడించారు. శుక్రవారం స్థానిక బొమ్ములూరు రోడ్డులోని లారీ స్టాండు వద్ద గల ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం పన్నులు పెంచడంతో లారీలను నడపలేని పరిస్థితిలో ఉన్నామన్నారు. గత కొంత కాలంగా లారీల పరిస్థితి పూర్తిగా దెబ్బతిందన్నారు. రాష్ట్రంలో రోడ్లు పూర్తిగా ధ్వంసమైనా పట్టించుకోక పోవడం వల్ల లారీలు పూర్తిగా రిపేర్లుతో ఉన్నాయన్నారు. వీటికితోడు ప్రభుత్వం గ్రీన్ ట్యాక్స్‌ను రూ.1350లు చేయడం వల్ల అర్థికంగా లారీ ఓనర్లు నలిగిపోతున్నారన్నారు. ఆయిల్ రేట్లు పెరిగిపోవటంతో కిరాయిలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం పన్నులు పెంచటం దారుణమన్నారు. ట్యాక్స్‌లను తగ్గించాలని కోరుతూ స్థానిక లారీ స్టాండు నుండి నెహ్రూచౌక్ వరకు నిరసన ర్యాలీ నిర్వహిస్తునట్లు తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ సభ్యులు అడుసుమిల్లి శ్రీనివాసరావు, గోళ్ళ శివా, మెరుగుమాల రామకృష్ణ, కళ్యాణ్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యకు తిలోదకాలు : బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను బోధిస్తున్నామంటూ ప్రభుత్వం చేస్తున్న ప్రచారం కేవలం ఆర్భాటంగానే కనిపిస్తున్నా, ఆచరణలో శూన్యమని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ విమర్శించారు. అవనిగడ్డలోని తన కార్యాలయం వద్ద శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేడు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు తెలుగు రాకపోవడం, అంకెలు కూడా తెలియక పోవడం బాధాకరమైన విషయమని విచారం వ్యక్తం చేశారు. నేడు రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు ఎంతగా దిగజారిపోయాయో యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషనల్ బోర్డు వెల్లడి చేసిందన్నారు. మాతృభాష తెలుగును చదవడంలో ఏపీ విద్యార్థులు వెనకబడి పోవడమే కాకుండా జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు ఆ భాషలో చిన్న అక్షరాలను సైతం గుర్తించలేని స్థితిలో ఉన్నారని గుర్తుచేశారు. లెక్కల్లో కూడా వెనుకబడి ఉన్నారని తీసివేతలు, బాగా హారాలు ఎలా చేయాలో తెలియని విద్యార్థులు అధిక సంఖ్యలో ఉన్నారని నివేదిక తెలియజేసినట్లు చెప్పారు.

పంటలకు మద్దతు ధర గ్యారెంటీ చట్టం

ఎపి రైతు, కౌలు రైతు సంఘాల డిమాండ్



మాట్లాడుతున్న రైతు, కౌలురైతు సంఘాల నాయకులు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం అదనంగా 50శాతం మద్దతు ధర గ్యారెంటీ చట్టం ప్రభుత్వం ప్రకటించాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.కేశవరావు, ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం రైతు సంఘం కార్యాలయంలో రైతు, కౌలురైతు సంఘాల జిల్లా సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, రైతు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను పట్టించుకోవడంలేదన్నారు. వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు పెరిగిపోవడంతో రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధరలు కూడా రాకపోవడంతో రైతాంగం అప్పుల పాలవుతోందన్నారు. రైతుల, కౌలురైతుల అన్నిరకాల రుణాలను రద్దు చేయాలని కోరారు. రాష్ట్రంలో వ్యవసాయానికి మీటర్లు పెట్టే చర్యలను విరమించుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుకు నిరసనగా, రైతులకు మద్దతు ధర రుణమాఫీ చట్టం తదితర డిమాండ్ల సాధన కోసం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో మరో ఉద్యమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ నెల 26న విజయవాడ నగరంలో బిఆర్‌టిఎస్ రోడ్డులో వేలాది ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పివి ఆంజనేయులు, కౌలురైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చనుమోలు సైదులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మద్దిరెడ్డి వెంకటరెడ్డి, కౌలురైతు సంఘం అధ్యక్షులు గువ్వల సీతారామిరెడ్డి, మండేపూడి చంద్రశేఖర్, సిహెచ్.హనుమంతరావు, మద్దిరెడ్డి మాధవరెడ్డి, వజ్రాల ధనలక్ష్మి పాల్గొన్నారు.

దళిత, గిరిజనులకు ట్రూ అప్ చార్జీలను మినహాయించాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి-విజయవాడ: జగజ్జీవన్‌రామ్ జ్యోతి 200 యూనిట్లు ఉచిత విద్యుత్‌ను పొందుతున్న దళిత, గిరిజనుల



ట్రుఆప్ ఛార్జీలు మినహాయించాలని విజయవాడ సర్కిల్ విద్యుత్ శాఖ సూపరింటిండెంట్ ఎ.మురళీమోహన్‌కు కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుండిమెడ క్రాంతికుమార్, జి.నటరాజు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నటరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఒత్తిళ్లకు లోబడి విద్యుత్ ఉత్పత్తి సంస్థలను కార్పొరేట్లకు కారు చౌకగా కట్టబెట్టేందుకు ఉచిత విద్యుత్ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తుందన్నారు. రాష్ట్రంలోని విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం డిస్కామ్‌ల మేనేజింగ్ డైరెక్టర్లు దళిత, గిరిజన కాలనీలో ఉన్న వారికి మాత్రమే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం వర్తిస్తుందని గత మే 12న ఇచ్చిన సర్క్యులర్ కుల వ్యవస్థను బలపరిచే విధంగా, కులవివక్షతను పాటించే విధంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఇళ్లు, ఇళ్లస్థలాలు అన్ని వర్గాల తరగతులకు ఒకే చోట ఇచ్చినప్పుడు, దళిత కాలనీలు, గిరిజన తండాల్లోనే నివాసం ఉంటేనే ఉచిత విద్యుత్ వర్తిస్తుందని సర్క్యులర్ ఇవ్వటం ఎంత వరకు సమజసమని ప్రశ్నించారు. నిబంధనల పేరుతో ఉచిత విద్యుత్ పొందుతున్న వారికి బిల్లులు ఇవ్వడం దారుణమన్నారు. కుల ధ్రువీకరణ ఆధారంగా ప్రాంతాలతో సంబంధం లేకుండా దళిత, గిరిజనులందరికీ సర్టిఫికెట్లను ఉచిత విద్యుత్ పథకం అమలు చేయాలని కోరారు.

26 నుంచి పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ నిషేధం : సత్యవతి

ప్రజాశక్తి-విజయవాడ: ప్లాస్టిక్ ఫ్లెక్సీ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలుపై విజయవాడ నగరపాలక సంస్థ, సచివాలయం సిబ్బందితో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శుక్రవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ ప్రాజెక్ట్స్ కెవి సత్యవతి ఈ నెల 26 నుంచి పూర్తిస్థాయిలో నిషేధం అమలు చేయాలన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే 2016 చట్టం మార్గదర్శకాలకనుగుణంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ నిబంధనలు కఠినంగా అమలు చేయడానికి నగరంలోని మూడు జోన్లలో ప్రత్యేక తనిఖీ బందాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. వీటికి అనుసంధానంగా నగరంలోని 286 వార్డ్ సచివాలయాల్లోని శానిటేషన్, అడ్మిన్, రెవెన్యూ సెక్రెటరీలు బృందంగా ప్రతీరోజు తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్లాస్టిక్ నిషేధం అమలుకు ప్రజలు, వాణిజ్య సముదాయాలు, వీధి వర్తకులు సహకరించాలని కోరారు. క్లాత్ బ్యానర్లు, జుట్ బ్యాగులు, గుడ్డ సంచులు, పేపర్ కప్పులు ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పి.రత్నావళి తదితరులు పాల్గొన్నారు.

రాకేష్ స్కూల్లో వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-వన్‌టౌన్

స్వామి వివేకానంద 160వ జయంతి పురస్కరించుకుని ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు బిఎస్‌కె పట్నాయక్ ఆధ్వర్యంలో రాకేష్ పబ్లిక్ స్కూల్లో స్కూల్ కరస్పాండెంట్ ఎన్.వి.రావు



సారథ్యంలో ఆరు నుండి పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలకు పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్స్, ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర వెంకట శివనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడ్డూరి శ్రీరామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి భోగవల్లి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అవ్వారు బుల్లబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే కళల పరమార్థం

పిఎన్‌ఎం రాష్ట్ర కార్యదర్శి అనిల్‌కుమార్

యనమలకుదురు : ప్రజా చైతన్యమే కళల పరమార్థమని పిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి పి.అనిల్‌కుమార్ అన్నారు. వాస్తవ పరిస్థితుల్ని అవగాహన చేసి జనబాహుళ్యాన్ని కర్తవ్యోన్ముఖుల్ని చేయడమే పిఎన్ఎం ఆశయమని తెలిపారు. పిఎన్ఎం తొలితరం నాయకుడు, ప్రజాకవి, 'అర్జంట్ కవి'గా పేరొందిన వడ్లమూడి నాగేశ్వరరావు 37వ వర్ధంతి కార్యక్రమం వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీ యనమలకుదురులో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ దాదాపు నాలుగైదు దశాబ్దాల క్రితమే వడ్లమూడి రాసిన అనేక పాటలు నేటికీ అన్వయిస్తున్నారంటే సామాజిక పరిణామాల పట్ల ఆయన అవగాహన ఏపాటిదో అర్థమవుతుందన్నారు. పిఎన్ఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాదె సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతులు, ఇతర ప్రజానీకం ఆయా సందర్భాల్లో ఎదుర్కొనే ఎన్నో సమస్యలపై అత్యంత సులభశైలిలో నాగేశ్వరరావు గేయాలు రాశారన్నారు. సైద్ధాంతిక అవగాహనను కుటుంబంలో స్వయంగా ఆచరించి చూపారని వడ్లమూడి కుమార్తె పద్మ అన్నారు. వడ్లమూడి



సహాధ్యాయి, పిఎన్ఎం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జివి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పాలకులు ఎంతగా తుత్తునియలు చేస్తున్నారో విశదీకరించారు. తొలుత నాగేశ్వరరావు చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం కృష్ణాజిల్లా కార్యదర్శి ఎస్‌కె ఖాసిం, ఒలీమా, పల్లా చిన్న పాపారావు, మస్తానమ్మ, వి శ్రీరాములు, ఎస్కే మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

మలేరియా వ్యతిరేక మాసోత్సవం

ప్రజాశక్తి-వన్‌టౌన్: మలేరియా వ్యతిరేక మాసోత్సవంలో భాగంగా విఎంసి ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. దోమలకు నివాస ప్రాంతాలైన గిరిపురం, బుడమేరు కట్ట, రాజరాజేశ్వరిపేట, వాంబే కాలనీ ప్రాంతాల్లో పర్యటించి సిబ్బంది పనితీరును పరిశీలించారు. దోమల నివారణకు చర్యలపై జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మోతిబాబు మున్సిపల్ కార్పొరేషన్ బయాలజిస్ట్ సూర్యకుమార్ నుంచి వివరాలు సేకరించారు. డిఐఓ డాక్టర్ అమత, సీనియర్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇక్బాల్ హుస్సేన్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ శ్రీదేవి దోమలు కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, దోమల ద్వారా వచ్చే వ్యాధుల లక్షణాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మలేరియా శానిటరీ ఇన్స్పెక్టర్ బోస్, రాజకుమార్, సబ్ యూనిట్ అధికారి సివిఆర్ ప్రసాద్, పాల్గొన్నారు.



బిఎస్ఎన్ఎల్ ఐపిటివి సేవలు ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: డిజిటల్ టెలివిజన్ ఛానల్స్‌పై రోజురోజుకీ ఆదరణ ఉండటంతో ఎపి బిఎస్ఎన్ఎల్ ఐపిటివి సేవలను ప్రారంభించినట్లు బిఎస్ఎన్ఎల్ బోర్డు డైరెక్టర్ వివేక్ బంజాల్ అన్నారు. నగరంలోని హక్షటల్ నోవాటెల్‌లో బిఎస్ఎన్ఎల్ ఐపిటివి సేవలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్, ఉల్కా టివి, సిటి ఆన్‌లైన్ మీడియా ప్రయివేట్ లిమిటెడ్‌తో కలిసి సంయుక్తంగా డిజిటల్ టెలివిజన్ ప్రసార సేవలను ప్రారంభించామన్నారు. బిఎస్ఎన్ఎల్ ఫైబర్ బ్రాడ్‌బ్యాండ్ విభాగంలో సరికొత్త సేవలను వినియోగదారులకు అందిస్తున్నామని తెలిపారు. ఐటిపివి కోసం ఎటువంటి సెట్‌టాప్ బాక్స్‌లు, ఏంటెనాలతో నిమిత్తం లేకుండా ల్యాన్ ద్వారా లేదా వైఫై ద్వారా సేవలను పొందవచ్చని తెలిపారు. అవసరం అనుకున్న వారికి సెట్‌టాప్ బాక్స్ ద్వారా కూడా సేవలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ ఎపి చీఫ్ జనరల్ మేనేజర్ సురేష్ కృష్ణ, ఉల్కా టివి డైరెక్టర్ రాఘవరావు, బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ వివేక్ దువా పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధానికి చర్యలు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీలో ఈ నెల 26 నుండి పూర్తిస్థాయిలో ప్లాస్టిక్‌ను నిషేధిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్ తెలిపారు. ఇప్పటికే ప్లాస్టిక్ వాడకంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం నుండి పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ నిషేధం అమలు చేయాలని ఉత్తర్వులు రావడంతో చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ నిషేధానికి తనిఖీలు నిర్వహించేందుకు సచివాలయాల పరిధిలో టీమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని నివారించడానికి ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



జ్యూయలరీ ఎక్స్‌పో ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: మునిసిపల్ ఎంప్లాయిస్ కాలనీలోని ఎ ప్లస్ కన్వెన్షన్‌లో యుఇ ది జ్యూయలరీ ఎక్స్‌పోను శుక్రవారం యునైటెడ్ ఎగ్జిబిషన్స్



ప్రాజెక్టు డైరెక్టర్ వి.కె. మనోజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా మూడు రోజుల పాటు అతి పెద్ద జ్యూయలరీ ప్రదర్శన ఏర్పాటు చేశామని నగర వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత 15 సంవత్సరాలుగా విజయవాడ నగరంలో ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నామని తెలిపారు. ముంబాయి, ఢిల్లీ, బెంగుళూరు, కోల్‌కత్తా, చెన్నయ్, జైపూర్, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం నుండి బంగారు నగర వర్తకులు అత్యాధునిక డిజైన్లతో ప్రదర్శనగా ఆభరణాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆభరణాలు కొనుగోలు చేయడంతో పాటు ఆర్డర్ ఇవ్వడానికి కూడా అవకాశం ఉందని తెలిపారు. సరికొత్త డిజైన్లతో వర్తకులు ఆభరణాలను తీసుకువచ్చారని ప్రతి ఒక్కరూ మూడు రోజుల ప్రదర్శనలో తిలకించవచ్చని తెలిపారు.

రాష్ట్ర ప్రభ్వుతం తరపున అజ్మీర్ దర్గాకు ప్రత్యేక చాదర్

ప్రజాశక్తి-వన్‌టౌన్: సూఫీ మహాత్ముల బాట అనుసరణీయమని మైనారిటి సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఏ.ఎం.డి.ఇంతియాజ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ వక్ఫ్ బోర్డు చైర్మన్ వి.ఖాదర్ బాషతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం తరపున సుఫీ మహాత్ములు హజరత్ ఖాజా గరీబ్ నవాజ్ ఉరుసు మహోత్సవంలో అజ్మీర్ దర్గాకు అందజేయనున్న ప్రత్యేక ఛాదర్‌ను ఆయన మీడియాకు చూపించారు. అనంతరం ఇంతియాజ్ మాట్లడుతూ సిఎం జగన్ ఆలోచన మేరకు మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ వక్ఫ్ బోర్డు వచ్చే నెల అజ్మీర్ షరీఫ్‌లో జరగనున్న 811 ఉరుసు గంధం మహోత్సవానికి అత్యంత అరుదైన అపురూపమైన చాదర్ తయరు చేయడం జరిగిందన్నారు. వక్ఫ్ బోర్డు అధికారులు, ముస్లిం ప్రముఖులు ఈ ఛాదర్‌ను తీసుకుని ఈ నెల 22న విజయవాడ నుంచి అజ్మీర్ షరీఫ్‌కు బయలుదేరనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు మెంబెర్ షిరీన్ బేగం, సిఇఒ ఎల్.అబ్దుల్ ఖాదిర్ తదితరులు పాల్గొన్నారు.

